## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers
JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:288 | మంగళవారం మే 19, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# అమెరికా మినహాయింపులు లేకున్నా..

. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లు




2లో

## మరింత పటిష్టంగా భారత్-నార్వే బంధం

- ఇంధనం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారం
- ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఏర్పాటు
- నార్వే పర్యటనలో ప్రధాని మోడీ కీలక ప్రకటన



2లో

## పేర్ని నానీ.. ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు నమ్మరు: కొనకళ్ల



మచిలీపట్నం: మాజీ మంత్రి పేర్ని నానిపై ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీపై తప్పుడు ప్రచారంతో ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మచిలీపట్నంలో కొనకళ్ల మీడియాతో మాట్లాడారు. "ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తున్నామని పేర్ని నానికి ఎవరు చెప్పారు? ఫేజ్-1లో ఒక్క ఎలక్ట్రిక్ బస్సు కొనలేదని ఆయన విమర్శలు చేస్తున్నారు. రవాణాశాఖ మంత్రిగా నాని పనిచేశారు కదా.. ఫేజ్-1 నిబంధనలు తెలుసుకో. 40 లక్షలకు పైబడి జనాభా ఉన్న నగరాల్లోనే ఎలక్ట్రిక్ బస్సులు తిప్పాలని గతంలో కేంద్రం నిబంధనల్లో స్పష్టంగా పేర్కొంది. అంత జనాభా ఉన్న నగరాలు మన రాష్ట్రంలో లేవు. అందుకే ఆనాడు రాష్ట్రానికి ఆ బస్సులు రాలేదు.

2లో..

## కేరళ సిఎంగా సతీశన్ ప్రమాణం

### ఆయనతోపాటు 20 మంది మంత్రులకు ఛాన్స్

### హాజరైన రాహుల్, ప్రియాంక, ఖర్గే, రేవంత్ రెడ్డి





కేరళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీడీ సతీశన్ కేరళ రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం గవర్నర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కాగా, మొత్తం 20 మందితో మంత్రివర్గం ఏర్పాటు అయింది. సతీశన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా.. 20 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 20 మందిలో 14 మంది తొలిసారిగా బాధ్యతలు చేపట్టినవారే కావడం గమనార్హం. సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రులను ఎంపిక చేసింది.

## అన్ని రాష్ట్రాల హైకోర్టులకు సీజేఐ సూచనలు



దిల్లీ: అన్ని రాష్ట్రాల హైకోర్టు సీజేలకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సూచనలు చేశారు. కేసుల విచారణలో సుప్రీంకోర్టు అనుసరిస్తున్న విధానాన్ని పాటించాలని సూచించారు. సోమ, శుక్ర వారాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణలు చేయాలన్నారు. ఇవాళ సుప్రీంకోర్టులోని అన్ని బెంచ్‌లలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణ జరిగింది. కేసు విచారణ వర్చువల్‌గా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగిందని న్యాయవాది ముకుల్ రోహత్గీ అన్నారు. హైకోర్టుల్లోనూ ఇలాగే జరిగేలా చూడాలని సీజేఐకి విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన సీజేఐ.. గత శుక్రవారమే హైకోర్టుల సీజేలకు సూచనలు చేశామన్నారు.

## న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో నమ్మకమైన భాగస్వామిగా ఏపీ: మంత్రి నారా లోకేశ్




- భవిష్యత్ న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో ఏపీని గ్లోబల్ భాగస్వామిగా తీర్చిదిద్దుతాం: నారా లోకేశ్
- దిల్లీలో 'యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా' సదస్సులో ప్రసంగం
- భారత్-అమెరికా భాగస్వామ్యంలో తదుపరి కీలక రంగం న్యూక్లియర్ ఎనర్జీ అని వ్యాఖ్య
- ఏపీకి బలమైన పోర్టులు, పారిశ్రామిక కారిడార్లు, పవర్ ఇన్‌ఫ్రా ఉన్నాయని వెల్లడి
- విశాఖను ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం
- 6 గిగావాట్ల డేటా సెంటర్లు విశాఖలో ఏర్పాటు కానున్నాయని వెల్లడింపు
- క్లీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల లక్ష్యం

దిల్లీ: భవిష్యత్ న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్‌ను నమ్మకమైన గ్లోబల్ భాగస్వామిగా నిలబెట్టడమే తమ ధ్యేయమని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రపంచ న్యూక్లియర్ ఎనర్జీ పరిశ్రమ కొత్త దశలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఇది కీలకంగా మారుతుందని చెప్పారు. దిల్లీలో న్యూక్లియర్ ఎనర్జీ ఇన్‌స్టిట్యూట్ , యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరం సంయుక్తంగా నిర్వహించిన 'యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా' సదస్సుకు లోకేశ్ అతిథిగా హాజరై మాట్లాడారు. భారత్-అమెరికా సహకారం ఇప్పటికే సాంకేతికత, రక్షణ, సెమీకండక్టర్లు, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో మార్పులు తెచ్చిందన్నారు. ఆ వ్యూహాత్మక భాగస్వామ్యంలోని తదుపరి ప్రధాన అధ్యాయం న్యూక్లియర్ ఎనర్జీ కాగలదని తాను బలంగా నమ్ముతున్నట్లు చెప్పారు.

## విశాఖ కేజీహెచ్‌లో సీఓసీ హిమోగ్లోబినోపతీస్ సెంటర్ ప్రారంభం



విశాఖపట్నం: గిరిజనుల సంరక్షణ, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి సంధ్యారాణి తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ వ్యాధిని ముందస్తుగా గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. సికిల్ సెల్ వ్యాధి బాధితులకు అండగా.. విశాఖ కేజీహెచ్‌లో సెంటర్ ఆఫ్ కాంపిటెంట్ హిమోగ్లోబినోపతీస్ సెంటర్‌ను కూటమి నేతలతో కలిసి ఆమె ప్రారంభించారు.

2లో

## ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్'కీలకం

- తక్షణం స్పందిస్తే ప్రమాదాల నివారణ సాధ్యం
- మాక్ డ్రిల్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి



2లో

ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం, వీలైనంత వరకూ ఆస్తులకు నష్టం కలగకుండా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రపంచస్థాయి సాంకేతికతతో విపత్తు రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్‌లలో భాగంగా, హైదరాబాద్‌లోని నె÷-లకెస్ రోడ్ హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ వద్ద సోమవారం నిర్వహించిన మాక్ డ్రిల్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో విపత్తు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హోం మంత్రి అనిత



2లో

## ఈఏపీసెట్ 2026 లో ఎంజేపి విద్యార్థుల హవా

- 516 ర్యాంక్ సాధించిన హర్షిణి
- అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో ఐదువేల లోపు ర్యాంకులు
- ఇంజనీరింగ్ లో 10వేల లోపు ర్యాంకులు
- విద్యార్థులకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం అభినందన




మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీ విద్యార్థులు ఈఏపీసెట్-2026 ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. అగ్రికల్చర్ , ఫార్మసీ మరియు ఇంజనీరింగ్ విభాగంలో ఉన్నత విద్యా కోర్సుల కోసం నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలో 3781 మంది విద్యార్థులు క్వాలిఫై అయ్యారు.

2లో

## బండి సంజయ్ తప్పు చేయలేదు: రాంచందర్‌రావు



# ఈ నెల 20 న మెడికల్ షాప్ ల బంద్



**కొల్చారం, మే 18,( జన సముద్రం న్యూస్):-**
ఈనెల 20న మెడికల్ షాప్ ల బందుకు పిలుపునిస్తున్నట్లుగా డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ జిల్లా ఉపాధ్యక్షులు, కౌడిపల్లి కొల్చారం, చిలప్ చెడ్ మండలాల మెడికల్ షాప్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆరుగొండ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులతో కలిపి స్థానిక తహసిల్దార్, ఎస్ఐలకు మెమొరండం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఆన్లైన్ మందుల అమ్మకాలు, అనుచిత ధరల మినహాయింపులను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో మండల స్థాయిలో బందుకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు పొన్నం మనోహర్, కోశాధికారి మాలి వెంకన్న, జిల్లా ఈసీ మెంబర్ కాలేరు శ్రీనివాస్ గోకుని రాజా గౌడ్ సందీప్ రెడ్యా నరసింహారెడ్డి ప్రభాకర్, ప్రశాంత్, శంకర్ గౌడ్, అనిల్ గౌడ్, ఫ్రేమ్, కుమార్, రహీం, యూసుఫ్, హరీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ ద్వారానే ఇసుకను పొందాలి:- ఎస్సై బాలకృష్ణ



**జనసముద్రం న్యూస్ మే 18: డిండి:-**
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల ప్రజలు ఆన్లైన్ ద్వారానే ఇసుకను పొందాలని డిండి ఎస్ఐ బాలకృష్ణ సూచించారు.ఇటీవల మండలంలోని వావిల్ కోల్ గ్రామ పరిధిలోని ఇసుక వాగుకు ప్రభుత్వం అనుసంధానం చేసిన మన ఇసుక వాహనం యాప్ ద్వారా ఇసుకను బుక్ చేసుకుని,తక్కువ ధరకు మండల ప్రజలు ఇసుకను పొందాలని ఎస్ఐ తెలిపారు.
సోమవారం మండలంలోని గోనబోయినపల్లి గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బాలకృష్ణ హెచ్చరించారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి,

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,





**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 18, 2026:**
వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంచిర్యా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల, షెట్ పల్లి
లలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మరింత పటిష్టంగా భారత్-నార్వే బంధం

మొదటిపేజీ తరువాయి
భారత్-నార్వే సంబంధాలను కొత్త స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్నర్‌షిప్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. అలాగే స్వచ్ఛ ఇంధనం, సముద్ర రంగం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు ప్రధాని తెలిపారు.పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్‌కు మద్దతుగా నిలిచినందుకు నార్వే ప్రభుత్వానికి మోదీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అస్థిరత పెరుగుతున్న సమయంలో భారత్-యూరప్ భాగస్వామ్యం మరింత కీలకమైందని మోదీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ నిబంధనలు, శాంతి భద్రతల పరిరక్షణలో భారత్, యూరప్ కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. భారత్-ఈయూ మధ్య చారిత్రక ఒప్పందంతో భారత్, నార్వేకు అనేక ప్రయోజనాలున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్-నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇస్రో-నార్వే స్పేస్ ఏజెన్సీ మధ్య ఒప్పందం కుదిరిందని, పరిశోధనల కోసం నార్వే సహాయం తీసుకుంటామని పేర్కొన్నారు. నార్వే సంస్థలు భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ, షిప్పింగ్, బ్లూ ఎకానమీ, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని మోదీ ఆహ్వానించారు. అలాగే ఆర్కిటిక్ పరిశోధనలు, అంతరిక్ష రంగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో కూడా భారత్-నార్వే కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు.

# ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్'కీలకం

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలకు అనుగుణంగా తెలంగాణలో విపత్తు నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని, అత్యాధునిక పరికరాలను పరిశీలించి, వాటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను, ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మాక్ డ్రిల్ ద్వారా లభించే అనుభవాలతో అధికారులు విపత్తుల సమయంలో మరింత బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. వరదలు, అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వేగవంతమైన స్పందన, వివిధ శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సన్నద్ధత ఎంతో కీలకమని ఆయన అన్నారు. ÷-రకృతి విపత్తులు సంభవించినప్పుడు మొదటి గంట ఎంతో కీలకమైనదని, దానిని 'గో÷-డలెన్ అవర్'గా పరిగణించాలని పేర్కొన్నారు. ఆ సమయంలో సిబ్బంది అంతా పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, అందుబాటులో ఉన్న అత్యాధునిక ఎక్విప్‌మెంట్‌ను సరిగ్గా వినియోగించి ప్రజలకు తక్షణ సేవలు అందించాలన్నారు. అగ్నిప్రమాదాలు, వరదల సమయంలో అన్ని వ్యవస్థలు సకాలంలో స్పందించి ఆస్తి, ప్రాణ నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రమాదం జరిగిందనే కాల్ రాగానే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా సరైన సమయంలో, సరైన ప్రాంతానికి చేరుకుని బాధిత ప్రజలకు సకాలంలో వైద్య, రక్షణ సేవలు అందించడం అధికారుల బాధ్యత అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.
వరదలు, అగ్నిప్రమాదాలు, ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వేగంగా సహాయక చర్యలు చేపట్టడం, అత్యవసర సేవలను సమన్వయం చేయడం కోసం ఇటువంటి మాక్ డ్రిల్‌లు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తుచేశారు. 1908లో సంభవించిన హైదరాబాద్ మహావరదలను, ఇటీవలి కాలంలో వచ్చిన గోదావరి?కృష్ణా నదుల వరదలను ప్రస్తావిస్తూ... విపత్తుల విషయంలో అప్రమత్తత లేకపోతే ఎంతటి ఘోర నష్టం జరుగుతుందో చరిత్ర చెబుతోందన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక పరికరాలు, శిక్షణ పొందిన రెస్క్యూ బృందాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అడవుల్లో సంభవించే అగ్నిప్రమాదాలు పచ్చదనాన్ని నాశనం చేస్తుంటే, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న అగ్నిప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా విపత్తుల సమయంలో చేపట్టిన రక్షణ చర్యలను అధ్యయనం చేస్తూ తెలంగాణలో అత్యుత్తమ విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. మాక్ డ్రిల్‌లో భాగంగా గాలితో నింపే లైఫ్ బోట్లు, నీటిలో చిక్కుకున్న వారిని రక్షించే అత్యాధునిక సాంకేతిక పద్ధతులు, అత్యవసర తరలింపు చర్యలు, సమన్వయంతో కూడిన రెస్క్యూ ఆపరేషన్‌లను ప్రత్యేక బృందాలు ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించాయి. అనంతరం మంత్రి నెక్లెస్ రోడ్ బోటింగ్ క్లబ్‌ను సందర్శించి అక్కడి రెస్క్యూ కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత విస్తృత స్థాయిలో మాక్ ఎక్సర్‌సైజ్‌లు నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, విపత్తు నిర్వహణ శాఖ ,జిల్లా అధికారులను మంత్రి అభినందించారు. ఈ భారీ మాక్ డ్రిల్ కార్యక్రమంలో విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, ఎన్‌డీఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ (రిటైర్డ్) సుధీర్ బెల్ పాల్గొన్నారు. వీరితో పాటు పోలీస్,్గ ÷ర్, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ , రెవెన్యూ, వైద్య ఆరోగ్య, జీహెచ్ఎంసీ , హైడ్రా, పరిశ్రమలు, రవాణా, పశు సంవర్ధక, వెటర్నరీ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని మాక్ డ్రిల్‌ను విజయవంతం చేశారు.

# ఈపీసెట్ 2026 లో ఎంజేపి విద్యార్థుల హవా

మొదటిపేజీ తరువాయి
వీరిలో ఐదువేల లోపు ర్యాంక్ 46మంది విద్యార్థులు, పదివేల లోపు ర్యాంక్ 178 మంది విద్యార్థులు సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో హర్షిణి (516వ ర్యాంక్), కల్పిత (1315 ర్యాంక్), కె. శ్రవణ్ కుమార్ (1377 ర్యాంక్), టి. నవ్య(1692 ర్యాంక్) అత్యుత్తమ ర్యాంక్ సాధించగా, ఇంజనీరింగ్ విభాగంలో బి. అనిరుధ్ (3513 ర్యాంక్ ), జి. వినోద్ కుమార్ (3568 ర్యాంక్ ), ఎన్. రుషిక్ వర్మ (4433 ర్యాంక్) సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో మొత్తం 1626 మంది ఎంజెపి విద్యార్థులు క్వాలి÷ కాగా వీరిలో ఐదు వేల లోపు ర్యాంక్ సాధించిన వారు 43 మంది విద్యార్థులు, పదివేల లోపు ర్యాంక్ సాధించిన వారు 122 మంది విద్యార్థులు ఉన్నారు. 20000 లోపు ర్యాంక్ 247 మంది విద్యార్థులు, 40000 లోపు ర్యాంక్ 703 మంది విద్యార్థులు సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో 2155 మంది విద్యార్థులు క్వాలి÷ కాగా వారిలో 5000 లోపు ర్యాంక్ ముగ్గురు విద్యార్థులు, 10000 లోపు ర్యాంక్ 56 మంది విద్యార్థులు, 20000 లోపు ర్యాంక్ 167 మంది విద్యార్థులు, 40000 లోపు ర్యాంక్ 412 మంది విద్యార్థులు సాధించారు. ఉన్నత విద్యా కోర్సుల్లో చేరేందుకు అరజత సాధించిన విద్యార్థులను, బోధన సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, ముఖ్య కార్యదర్శి బాల మాయా దేవి గారు, ఎం జె పి కార్యదర్శి బడుగు సైదులు గారు అభినందించారు. ఈ ఫలితాలు బీసీ గురుకుల విద్యాసంస్థల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ప్రత్యేక శిక్షణ, క్రమశిక్షణకు నిదర్శనంగా నిలుస్తున్నాయని వారు కొనియాడారు. ప్రభుత్వం గురుకుల విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రత్యేక దృష్టి సారించిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు మెరుగు పరిచామని, ప్రత్యేక ఆన్ లైన్ కోచింగ్ ద్వారా విద్యార్థులకు అవసరమైన పోటీ పరీక్షల శిక్షణ అందిస్తున్నామని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ మాత్రమే ఉండగా గత ఏడాది కొత్తగా పది సిఓఇలు లు, ఈ ఏడాది మరో పది సిఓఇలు ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ఏడాది మరింత ఎక్కువ సంఖ్యలో బీసీ గురుకుల విద్యార్థులు ఉన్నత విద్యా కోర్సులకు శిక్షణ తీసుకుని అత్యుత్తమమైన ఫలితాలు సాధిస్తారని ఆయన ఆకాంక్షించారు.

# అమెరికా మినహాయింపులు లేకున్నా.

మొదటిపేజీ తరువాయి
దేశీయ ఇంధన అవసరాలు, ప్రయోజనాలకు అనుగుణంగానే ముడి చమురు దిగుమతులు ఉంటాయని కేంద్ర ప్రభుత్వం పునరుద్ఘాటించింది. అమెరికా ఆంక్షల సడలింపు ఉన్నా, లేకపోయినా రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగుతాయని స్పష్టం చేసింది. రష్యా పెట్రోలియం ఉత్పత్తులపై అమెరికా ఆంక్షల మినహాయింపు గడువు ముగిసిన నేపథ్యంలో కేంద్రం దీనిపై తాజాగా స్పందించింది.
"రష్యా చమురుపై అమెరికా ఆంక్షలు అమల్లో ఉన్నప్పుడు కూడా భారత్ అక్కడి నుంచి కొనుగోలు చేసింది. ఆంక్షలను సడలించినప్పుడూ మాస్కో నుంచి చమురు దిగమతి చేసుకున్నాం. ఇప్పుడు కూడా ఆ కొనుగోళ్లు కొనసాగుతాయి. చమురు ఏ దేశం నుంచి కొనాలనేది పూర్తిగా మన వాణిజ్య ప్రయోజనాలపైనే ఆధారపడి ఉంటుంది. అందువల్ల అమెరికా ఆంక్షల సడలింపు ఉన్నా.. లేకపోయినా మనకు ఇంధన సరఫరాపై ఎలాంటి ప్రభావం పడదు" అని కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ సోమవారం వెల్లడించారు. అలాగే, దేశంలో ముడిచమురు కొరత లేదని ఆమె స్పష్టం చేశారు.
ఇరాన్ తో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగిన వేళ.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు భారత్ సహా ప్రపంచ దేశాలకు అనుమతిస్తూ అమెరికా ఆంక్షలు సడలించిన సంగతి తెలిసిందే. అయితే, ఇప్పటికే సముద్రంలో ఉన్న రష్యా చమురు నౌకల నుంచి మాత్రమే ఈ కొనుగోళ్లు జరపాలని గతంలో వెల్లడించింది. ఆ గడువు మే 17తో ముగిసిన నేపథ్యంలో.. దేశంలో చమురు కొరతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తాజాగా స్పష్టతనిచ్చింది. మే నెలలో ఇప్పటివరకు రష్యా నుంచి భారత్ సగటున రోజుకు 23 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకున్నట్లు కెప్లెర్ డేటా పేర్కొంది.

# న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో నమ్మకమైన భాగస్వామిగా ఏపీ: మంత్రి నారా లోకేశ్

మొదటిపేజీ తరువాయి
భారత్‌లో ఇంజినీరింగ్ ప్రతిభ, తయారీ రంగంలో విస్తృతి, ఖర్చు విషయంలో పోటీతత్వం ఉన్నాయని మంత్రి లోకేశ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు పారిశ్రామిక ఇన్‌ఫ్రా, పోర్ట్స్, లాజిస్టిక్స్ కనెక్టివిటీ అమలు సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని చెప్పారు. ముఖ్యంగా ఏపీకి ఎన్నో అదనపు ప్రయోజనాలు ఉన్నాయని మంత్రి వివరించారు. ఏపీలో సువిశాలమైన తీరప్రాంతం, శక్తిమంతమైన పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, విస్తృతమైన పారిశ్రామిక కారిడార్లు, ప్రతిష్ఠాత్మక పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అమలు చేస్తున్నామని చెప్పారు. కొత్త పారిశ్రామిక కారిడార్లను నిర్మిస్తున్నామని.. ఎలక్ట్రానిక్స్ తయారీ సామర్థ్యాన్ని పెంచుకుంటున్నామని తెలిపారు.
వివిధ రకాల రెన్యువబుల్ ఎనర్జీ సాధనకు ఆ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నామని లోకేశ్ తెలిపారు. విశాఖను ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని.. 6 గిగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్లు పోర్టు సిటీలో రాబోతున్నాయని వివరించారు. డేటా సెంటర్ల చుట్టూ తయారీ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో రెన్యూవబుల్స్, స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ ఇన్‌ఫ్రా, మ్యానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్, గ్రిడ్ ఆధునికీకరణ రంగాల్లో సుమారుగా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

# పేర్ని నానీ.. ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు నమ్మరు: కొనకళ్ల


మొదటిపేజీ తరువాయి
ఫేజ్-2లో జగన్ 100 బస్సులు ఎవరి జేబులోని డబ్బులు తీసి కొన్నారో పేర్ని నాని చెప్పాలి. ఆ బస్సుల్లో ఆర్టీసీ డ్రైవర్లకు శిక్షణ ఇచ్చి మరీ నడిపామని ఆయన పచ్చి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటు. ఏది పడితే అది మాట్లాడేస్తే ప్రజలు నమ్మరు. వైకాపా హయాంలో ఆర్టీసీని విచ్ఛిన్నం చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాం. రాష్ట్రానికి 750 ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు కేంద్రం టెండర్లు పిలిచింది. ఆర్టీసీ అభివృద్ధికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది" అని కొనకళ్ల నారాయణ వివరించారు.

# విశాఖ కేజీహెచ్‌లో సీఓసీ హిమోగ్లోబినోపతీస్ సెంటర్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి
సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నివారణ మిషన్ 2047లో భాగంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.3.77 కోట్ల వ్యయంతో వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హోం మంత్రి అనిత

మొదటిపేజీ తరువాయి



తిరుమల: ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్న సీఎం చంద్రబాబుకు శక్తి ఇవ్వాలని ప్రార్థించినట్లు చెప్పారు. "రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి తోడ్పడుతున్న మోదీ, పవన్‌కు కృతజ్ఞతలు. తిరుమలకు వచ్చే భక్తుల భద్రతే ధ్యేయంగా పోలీసు శాఖ చర్యలు చేపడుతోంది" అని అనిత తెలిపారు.
అనంతరం తిరుపతిలోని సబ్ జైలును ఆమె పరిశీలించారు. గంజాయి సరఫరా, వాడకాన్ని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. వీటి వెనుక ఎవరున్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కారాగారంలో వసతులు, ఖైదీల భద్రతపై ఆరా తీశారు. నూతన జిల్లా జైలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని.. ఇందుకోసం స్థల పరిశీలన చేస్తున్నామన్నారు. జైళ్ల శాఖలో ప్రక్షాళన చేపట్టామని, ఖైదీల్లో పరివర్తన కోసం సిబ్బంది కృషి చేస్తున్నారని వెల్లడించారు.

# కారోబార్‌పై దాడి ఘటనను ఖండించిన ఉద్యోగుల సంఘం

- ఎల్కతుర్తిలో కారోబార్‌పై దాడి ఘటన కలకలం
- పది రోజులైనా చర్యలు లేవంటూ ఉద్యోగుల ఆగ్రహం
- నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- సునీల్‌కు న్యాయం చేయాలని కారోబార్ల సంఘం డిమాండ్

**ఎల్కతుర్తి, మే 18(జనసముద్రం)**




హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని కోతులనడుమ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల సునీల్, తండ్రి ఎల్లయ్య,కోతులనాడుమ గ్రామ పంచాయతీలో కారోబార్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గత నెల 7వ తేదీన మధ్యాహ్నం సమయంలో గ్రామపంచాయతీకి సంబంధించిన పనుల నిమిత్తం ఎంపీడీవో కార్యాలయం ఎల్కతుర్తికి వచ్చిన సందర్భంగా కోతులనడుమ గ్రామానికి చెందిన పోచాల వినయ్ తండ్రి ఆనందం, ఆడెపు మణిధరాజ్ తండ్రి ప్రసాద్‌లు తనపై దుర్భాషలాడుతూ దాడికి పాల్పడ్డారని సునీల్ ఆరోపించాడు. తాను దళితుడిననే కారణంతో చిన్నచూపు చూస్తూ దూషించారని, ఈ ఘటనపై అదే రోజు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటనను తెలంగాణ గ్రామ పంచాయతీ కారోబార్, బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండించింది. విధులకు ఆటంకం కలిగిస్తూ ఎంపీడీవో కార్యాలయంలోనే ఎంపీవో సీహెచ్ రవి సాక్షిగా... సునీల్‌పై దాడి జరగడం దురదృష్టకరమని సంఘ నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాతర్ల సదానందం, భువనగిరి పోచయ్య, కుడితాడి రవీందర్, ఉదర కోటయ్య, బందెల మొగిలి, శ్రీరాముల రాజు, కట్కూరి శ్రీనివాస్, ఆరెపల్లి కుమారస్వామి, ఏం డి హైమద్ భాషా, తామస్ రెడ్డి, నిమ్మల వెంకటరాములు, గొర్రె వెంకటేశ్వర్లు,గుజల్ల లక్ష్మణ్ కుమార్, మంద సునీల్ కుమార్, పోలు సారంగపాణి, మామిడి ఉమ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ అందట్లేదని లబ్ధిదారుల ఆవేదన

- అర్హులమైన గ్యాస్ సబ్సిడీ అందట్లేదు
- మహాలక్ష్మి పథకం అమలుపై లబ్ధిదారులు అసంతృప్తి

**ఎల్కతుర్తి, మే 18(జనసముద్రం)**




హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని ప్రకటించినప్పటికీ, అర్హులైన లబ్ధిదారులకు సబ్సిడీ అందడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలు ఈ పథకానికి అర్హులు కాగా, ఈ-కేవైసీ ప్రక్రియను కూడా తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించింది. దీనికోసం గ్యాస్ ఏజెన్సీలు, డెలివరీ సిబ్బంది, మొబైల్ యాప్‌ల ద్వారా వినియోగదారులు ఈ-కేవైసీ పూర్తి చేసుకున్నారు. సంబంధిత పత్రాలను ఎంపీడీవో కార్యాలయాల్లో కూడా సమర్పించినట్లు లబ్ధిదారులు తెలిపారు. అయితే అన్ని పత్రాలు సక్రమంగానే ఉన్నాయని అధికారులు చెబుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అందించాల్సిన మహాలక్ష్మి సబ్సిడీ మాత్రం ఖాతాల్లో జమ కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. గ్యాస్ ఏజెన్సీలు, ఎంపీడీవో కార్యాలయాల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా సమస్య పరిష్కారం కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఉజ్జ్వల యోజన సబ్సిడీ వస్తోందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అదనపు సబ్సిడీ మాత్రం అందడం లేదని లబ్ధిదారులు తెలిపారు. వెంటనే సమస్యను పరిష్కరించి అర్హులైన కుటుంబాలకు మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ అందేలా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మాటలు తప్ప చేతలు లేవు!

- దాసరి పాండు తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**




భువనగిరి:-రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు తప్ప చేతలు లేవని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. ఈ రోజున సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో పిఏ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చే ముందు ఆశ వర్కర్లు సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వం మీ సమస్యలు పట్టించుకోవడం లేదని,పరిష్కారం చేయలేదని మన రాష్ట్ర ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కారం చేస్తామని,నెలవారీగా ఫిక్స్ వేతనం నిర్ణయిస్తామని వేతనం ప్రతి నెల వేతనం చెల్లిస్తామని,కార్మిక చట్టాల అమలు చేస్తామని,కనీస వేతనాలు అమలు చేస్తామని,అధికారుల వేధింపులు ఆపుతామని,నాణ్యమైన డ్రెస్ ఇస్తామని,అదనపు పనులు చెప్పమని,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని,ఉద్యోగ భద్రత కల్పిస్తామని అనేక మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నేటికీ ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పని భారం పెరిగిందని,అధికారుల వేధింపులు పెరిగినాయని,సమ్మె సందర్భంగా వచ్చి మాట్లాడిన ఎమ్మెల్యేలు,మంత్రులు కనబడతలేరని సమస్యలు పట్టించుకోవడంలేదని,కేవలం మాటలను తప్ప చేత చేయడానికి చేతగాని ఈ రాష్ట్ర ప్రభుత్వమని,చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ,తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కసగోని లలిత,నాయకురాలు పుష్ప,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం కృషి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 18, 2026:**





ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా క్రీడాధికార సంస్థ మైదానం వరకు చేపట్టిన తెలంగాణ మారథాన్-ఫిజికల్ లీటరసి కార్యక్రమంలో మంచిర్యాల డి. సి. పి,ఏ. భాస్కర్, గుడిపేట 13వ పటాలము కమాండెంట్ వెంకటేశ్వర్లు, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, ఎ. సి. పి. ప్రకాష్, యువతీ యువకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మన భారత దేశం యువ భారతదేశం అని, భారత దేశంలో యువ జనాభా అధికంగా ఉందని తెలిపారు. రాష్ట్ర, దేశ అభివృద్ధిలో యువత అత్యంత కీలకమని, దేశ అభివృద్ధి కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని తెలిపారు. ఆరోగ్యం, క్రమశిక్షణ కలిగి ఉండాలని, వ్యాయామం, యోగ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. మాదక ద్రవ్యాలు, మద్యం వల్ల కలిగే అనర్థాలను తెలుసుకొని యువత వాటికి దూరంగా ఉండాలని, మాదకద్రవ్య రహిత తెలంగాణగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. “నో టు డ్రగ్స్ - ఎస్ టు ఎక్సర్సైజ్” నినాదం దిశగా ప్రతి ఒక్కరు ఆరోగ్యం వైపు అడుగులు వేయాలని, ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా శారీరక రుగ్మత, మానసిక ఆందోళనల నుంచి బయటపడవచ్చు అని, అనారోగ్యం దరిచేరకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, యువతి యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జడల యషిల్ గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజ్ఞాన్ స్కూల్ విద్యార్థికి ఆర్థిక సహాయం

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



భువనగిరి:-ఇటీవల విడుదల అయిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా టాప్ ర్యాంకు భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థి సారా సాయి మాధవ్ 581/600 సాధించారు. వారి ఉన్నత చదువుల కొరకు యాదాద్రి భువనగిరి జిల్లా చెందిన జడల యషిల్ గౌడ్ (జె వై జి )ఫౌండేషన్ చైర్మన్ జడల యషిల్ గౌడ్ ఇంటర్మీడియట్ చదువుకై పూర్తి బాధ్యత తీసుకున్నట్లు మరియు ముందస్తుగా నగదు 1లక్ష రూపాయలు ఆర్థిక సహాయం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ చేతుల మీదుగా వారి తండ్రి సారా మల్లేశం గౌడ్ కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి భవిష్యత్తు చదువులకై పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని,భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారి తండ్రి సార మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ నా కుమారుడి చదువుకై ఆర్థిక సహాయం అందజేస్తున్న జడల యషిల్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ డా.పగిడాల జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యాన్ని పట్టించుకొనే నాథుడే లేడని రైతుల ఆవేదన

**జనసముద్రం ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కండ్లే శ్రావణకుమార్**



మే 18 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయనీకి గత పది రోజులుగా వరి ధాన్యాన్ని కోసి వ్యవసాయ కేంద్రానికి తరలించి అక్కడ తేమ ఆరాడం కోసం ఉంచిన సమయంలో ప్రభుత్వం ఐకెపి సెంటర్లకు అప్పగించి తూతూ మంత్రంగా వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని జన్నారం మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎండకు ఎండి పాములు తేళ్లు అనక గత నాలుగు నెలలుగా కష్టపడి వరి ధాన్యాన్ని పండించి జన్నారం మార్కెట్ యార్డ్ కు తరలిస్తే ఇదిగో ఇప్పుడు కొంటాం అప్పుడు కొంటాం అంటూ కాలయాపనాలు చేస్తూ ఐకెపి సెంటర్ వాళ్ళు నిర్లక్ష్యం చేస్తున్నారాని రైతులు అంటున్నారు గత నాలుగు రోజుల నుండి ఉరుములతో కూడిన వర్షాలు మరియు వడగాలులు విపరీతంగా వస్తున్న తరుణంలో రైతులు బిక్కుబిక్కుమంటూ పండించిన పంటను అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కుమంటూ ఏ సమయంలోనైనా వర్షాలు పడతాయని భయాందోళనకు గురవుతున్నారు అంతేకాకుండా ఐకెపి సెంటర్లలో కనీసం వరి ధాన్యాన్ని బయట నుండి వచ్చిన ఆవులు తింటున్నప్పటికీ వాటిని బయటికి కొట్టే వారే కరువైపోయరాని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కావున దీనిపై మంచిర్యాల జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలలో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకొని ఆ యొక్క రైతులకు సంబంధించిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగో చేసి రైతులను ఆదుకోవాలని వారు పై అధికారులను కోరుచున్నారు

# బయ్యారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 18**



మహబూబాబాద్ జిల్లా బయ్యారం పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, కార్యాలయ గదులు, సిబ్బంది పని విధానాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నిర్వహణ, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు.

అనంతరం బయ్యారం ఎస్ఐ ప్రశాంత్‌ను అడిగి పోలీస్ స్టేషన్‌లో ఉన్న సిబ్బంది బలం, వారి విధులు, పని విభజన తదితర అంశాలపై సమాచారం తీసుకున్నారు. సిబ్బంది పనితీరు మరింత మెరుగుపర్చాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, స్టేషన్‌కు వచ్చే పిటిషనర్లతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామాల వారీగా పర్యటనలు నిర్వహిస్తూ గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకోవాలని ఆదేశించారు.

అలాగే విపిఓలు ( విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ ) యాక్టివ్‌గా పనిచేయాలని, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని, వేసవి కాలంలో చోరీలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు.

జిల్లాలో గంజాయి నిర్మూలన చర్యలను మరింత వేగవంతం చేయాలని, అక్రమ రవాణా మరియు విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.

# కలెక్టర్ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్య మాధవరం కృష్ణారావు

**జనసముద్రశీ న్యూస్‌కూకట్ పల్లి ప్రతినిధి మే 19**

కూకట్పల్లి మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో జరిగిన జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు ,జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులతో సహా మేడ్చల్ జిల్లా ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కేపీహెచ్బీ లోని ఎన్టీఆర్ స్కూలుకు సంబంధించి ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభించామని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పనులు ఆగడంపై.. ఆ విషయమై ఎన్నోసార్లు కలెక్టర్కు నివేదించామని... ఆ స్థలాన్ని జిహెచ్ఎంసికి కేటాయించి. స్కూల్ నిర్మాణం పూర్తి చేసే విధంగా అధికారులకు సూచనలు ఇవ్వాలని ..సొంత నిధులతో స్కూల్ నిర్మిస్తామన్నా కూడా ముందుకు రావడం లేదని తెలిపారు ..అలాగే ఫతేనగర్ డివిజన్ అమృత తండాలో ఉంటున్న నిరుపేదలుకు కట్టిన డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని తెలిపారు. అలాగే కెపిహెచ్బి లో జిహెచ్ఎంసి స్థలాలలో కూడా హౌసింగ్ బోర్డు వారు బోర్డులు ఏర్పాటు చేస్తున్నారని.. ఇవి ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని సూచించారు. అలాగే ప్రశాంత్ నగర్ లోని హెల్త్ సెంటర్ నిర్మాణం కొరకు స్థలం కేటాయించామని ఇప్పటికే పనులు ప్రారంభించాలని అధికారులకు తెలిపామని. ఆ పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని .శ్రీ కెపిహెచ్బి లోని 100 పడకల ఆసుపత్రి పనులు వేగవంతం చేసే విధంగా చూడాలని.. దీనికి టెండర్లు కూడా పూర్తి చేసి గుత్తేదారిని కూడా నియమించడం జరిగిందని ఆసుపత్రి నిర్మాణం త్వరితగతిన పూర్తిచేస్తే నిరుపేదలకు ఉపయోగపడుతుందని.. అలాగే నియోజకవర్గంలోని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని పెండింగ్లో ఉన్న పనులు కూడా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఈ సమావేశంలో కోరారు..

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి,

- భీమారం మండలంలోని వరి కొనుగోలు కేంద్రాల సందర్శన,
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 18, 2026:**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని భీమారం మండలం పోలంపల్లి, భీమారం లలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. భీమారం మండలం అంకుశపూర్, నస్పూర్ మండల కేంద్రంలో గల రైస్ మిల్లులను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి సందర్శించి ధాన్యం దిగుమతి ప్రక్రియ పరిశీలించారు. రైస్ మిల్లర్లు కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. ఒకరోజులో కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చుడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారంపై అధికారులు సమన్వయంతో కృషి చేయాలి.

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 18, 2026:





ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు సమన్వయంతో కృషి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణం జాఫర్ నగర్ ప్రాంతానికి చెందిన పర్వీన్ సుల్తానా, ఫర్జానా నిరుపేద అయిన తమకు రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కమ్మరి రాజేశ్వరి నిరుపేద అయిన తనకు ఒంటరి మహిళ పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం ఎన్ టి ఆర్ నగర్ కు చెందిన ముజ్జిగ స్వప్న కూలి పని చేసుకుంటూ జీవిస్తున్న నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం చాకేపల్లి గ్రామస్తులు తమ గ్రామంలో ఎస్ సి నేతకాని గూడెంలో మంజూరు అయిన బోర్ వెల్ ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం వినాయక నగర్ కాలనీవాసులు తమ కాలనీలో ఇండ్ల మధ్యలో నిర్వహిస్తున్న బీడీ ఫ్యాక్టరీని తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం మాకులపేట గ్రామానికి చెందిన ముత్తినేని రాజమణి తన పొలంలో సాగు చసిన మొక్కజొన్న పంట చేతికి వచ్చే సమయంలో అడవి పందులు పూర్తిగా నాశనం చేశాయని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 64 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

మండల ప్రత్యేక అధికారులుగా నియమించబడిన జిల్లా అధికారులు తమ మండలాల పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులు, గోదాములకు తరలించాలని, దిగుమతి, హమాలీల సంఖ్య పెంపుదల అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు పర్యాటక రంగం ఆధ్వర్యంలో నిర్వహించవలసిన కార్యక్రమాల సంబంధిత కరపత్రాలు, గిరిజనుల సంక్షేమం కోసం దేశవ్యాప్తంగా చేపట్టిన జన జాతీయ గరిమ ఉత్సవ్ 2026 సంబంధిత గోడ ప్రతులను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. యువ టూరిజం క్లబ్, అవగాహన కార్యక్రమాలు, హెరిటేజ్ వాక్, స్థానిక ఇన్ఫ్లుయెన్సర్/యూట్యూబర్స్ సమావేశం, స్వచ్ఛత, టూరిజం బ్రాండ్ విడుదల, పారిశుధ్యం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ధర్తీ ఆబా జన జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ లో భాగంగా గిరిజన గ్రామాలలో రహదారులు, త్రాగునీరు, ఆరోగ్యం, విద్యుత్, ఇండ్ల నిర్మాణం వంటి కనీస సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలి

- మాజీ ఎంపిపి యర్కల సుధాకర్ గౌడ్

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:





బీబీనగర్ మండలంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని బీబీనగర్ మాజీ ఎంపిపి యర్కల సుధాకర్ గౌడ్ ప్రభుత్వాన్ని,అధికారులను కోరారు.మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులతో కలిసి సోమవారం రోజున మండల పరిధిలోని రాఘవాపురం,వెంకిర్యాల,మక్తా అనంతారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేసిందన్నారు.ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల్లో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రాల్లో తగిన సదుపాయాలు లేకపోవడంతో పాటు ధాన్యం కొనుగోలు విషయంలో పలు లోపాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రాంతాల వారీగా ఒకే రైస్‌మిల్లుకు తరలించే విధానం కొంతవరకు మంచిదేనని పేర్కొన్న ఆయన,రోజుకు కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని ఎగుమతి చేయాల్సి ఉన్నప్పటికీ రైస్‌మిల్లర్ల నిర్లక్ష్యంతో ఆలస్యం జరుగుతోందన్నారు.ధాన్యం దిగుమతి,నిల్వ మరియు తరలింపు ప్రక్రియలో అవ్యవస్థలు నెలకొన్నాయని విమర్శించారు.అలాగే కొందరు రైస్‌మిల్లర్లు 'తరుగు' పేరుతో రైతులపై అదనపు కోతలు విధిస్తున్నారని,క్వింటాకు నిర్దేశిత బరువుకంటే ఎక్కువ బరువు వేయించడం,గన్నీ బ్యాగుల పేరుతో డబ్బులు కోత విధించడం వంటి మోసాలను అరికట్టాలని అధికారులను రైతులు,గ్రామస్తులు,స్థానిక నాయకులు కోరినట్లు తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి,ధాన్యాన్ని వేగంగా తరలించేలా చర్యలు తీసుకోవాలని సుధాకర్ గౌడ్ డిమాండ్ చేశారు.వర్షాల కారణంగా ధాన్యం తడిసి రైతులు నష్టపోతే ఊరుకునేది లేదని,కొనుగోలు త్వరితగతిన ప్రారంభించక పోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి,జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మంచాల రవికుమార్,పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు,బిఆర్ఎస్ మండల నాయకులు గూదె శ్రీశైలం,డబ్బికర్ రాజేశ్వర్,దేవరుప్పల పృథ్వీ,దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డ,స్థానిక బిఆర్ఎస్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# మేడిపల్లిలో ఉన్న రెండు భారీ ట్యాంకులను నింపి ప్రతి ఇంటికి నీరు అందేలా చూడాలి

- మేడిపల్లి,పీర్జాదిగూడ ప్రజల తాగునీటి సమస్యలను పరిష్కరించాలని హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులకు వినతిపత్రం అందజేసిన తుంగతుర్తి రవి

జనసముద్రం న్యూస్/ మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:



మేడిపల్లి,పీర్జాదిగూడ పరిధిలోని పలు తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్ బి) జనరల్ మేనేజర్ (జిఎం) సంతోష్ కుమార్ కి మరియు డీజీఎం సరిత కి ఉప్పల్ జోన్ హెచ్ఎండబ్ల్యూఎస్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.?ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ...మేడిపల్లి మరియు పీర్జాదిగూడ డివిజన్లలోని ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.వినతిపత్రంలో ప్రధాన సమస్యలైన మేడిపల్లిలో ఉన్న రెండు భారీ రిజర్వాయర్ ట్యాంకులను పూర్తిగా నింపి,ప్రతి ఇంటికీ నిరంతరాయంగా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని,మేడిపల్లి,పీర్జాదిగూడ డివిజన్లలో జరుగుతున్న నీటి లీకేజీలను అరికట్టాలని,కాలం చెల్లిన పాత పైప్‌లైన్ల స్థానంలో నూతన పైప్‌లైన్లను రీప్లేస్ చేయాలని కోరారు.తాగునీటి సౌకర్యం లేని పలు కాలనీలను గుర్తించి,అక్కడ కొత్తగా తాగునీటి పైప్‌లైన్లను ఏర్పాటు చేయాలని జీఎం ని కోరారు.ఈ కార్యక్రమంలో సోమయ్య,బఱ్రె నాగరాజు,పద్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం

- పనులను పర్యవేక్షించిన సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్
- నిత్య జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించడానికి శరీర దృఢత్వానికి యోగ ఎంతో అవసరం
- గ్రామాభివృద్ధి,ప్రజల ఆరోగ్యమే లక్ష్యం
- సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్





బీబీనగర్ గ్రామ పంచాయతీలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున ఉదయం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు.గ్రామ అభివృద్ధి మరియు ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరియు గ్రామ పాలక మండలి సభ్యులు చురుగ్గా పాల్గొన్నారు.ఉదయం 6:30 గంటలకు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు,సిబ్బంది కలిసి 30 నిమిషాల పాటు యోగా నిర్వహించారు.నిత్య జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించడానికి మరియు శారీరక దృఢత్వానికి యోగా ఎంతో అవసరమని ఈ సందర్భంగా సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.యోగా అనంతరం గ్రామంలో పాదయాత్ర నిర్వహిస్తూ,ప్రగతి ప్రణాళికలో భాగంగా జరుగుతున్న పనులను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ఉపసర్పంచ్ గోలి నర్సింహా రెడ్డి,వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి రవీందర్,కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్,సోమ శివ కుమార్,నెల్లుట్ల శ్రీశైలం,పిట్టల శ్యామల శ్రీనివాస్,బుర్ర సుదర్శన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డ శ్రీనివాస్,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఈద్‌గాహ్‌లో బక్రీద్ నమాజ్‌కు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి

- మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:



భువనగిరి పట్టణంలోని ఈద్‌గాహ్‌లో జరగనున్న ఈద్-ఉల్-అజ్హా (బక్రీద్) నమాజ్ సందర్భంగా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఖతీబ్ ఈద్‌గాహ్ మరియు జామియా మస్జిద్,భువనగిరి ప్రజా ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఖతీబ్ మరియు ముతవల్లీ మొహమ్మద్ అజీజ్ హుస్సేన్ ఖురేషి ఆధ్వర్యంలో ఎం.డి.అమీన్ మైమన్,కౌన్సిలర్ ఎండి.షఫీఖ్ అహ్మద్,ఎండి.లయాక్ తదితరులు పాల్గొన్నారు.వినతిపత్రంలో భువనగిరి ఈద్‌గాహ్‌లో ప్రతి సంవత్సరం వేలాది మంది ముస్లింలు బక్రీద్ నమాజ్‌లో పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మే 28,2026 లోపు ఈద్‌గాహ్ ప్రాంగణంలో గడ్డి తొలగింపు,శుభ్రత పనులు,టెంట్ (పందల్) ఏర్పాటు,మైక్ మరియు సౌండ్ సిస్టమ్,నమాజ్ మత్తులు,తాగునీటి సదుపాయం,వుజూ కోసం నీరు,వాహనాల పార్కింగ్ ఏర్పాటు,ఈద్‌గాహ్ ప్రాంగణానికి వైట్‌వాష్ వంటి సౌకర్యాలను కల్పించాలని కోరారు.సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేస్తే బక్రీద్ నమాజ్ ప్రశాంతంగా,సజావుగా నిర్వహించేందుకు వీలవుతుందని ప్రతినిధులు తెలిపారు.

# తోటి రిపోర్టర్ జ్ఞాపకార్థం ఐజేయూ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





కోరుట్ల నియోజకవర్గ జనసముద్రం న్యూస్ మహమ్మద్ అఫ్రోజ్ మే 18 మెట్ పల్లి :

తోటి రిపోర్టర్ మిత్రుడు మహమ్మద్ ఫిరోజ్ ఖాన్ జ్ఞాపకార్థం సోమవారం రోజున ప్రభుత్వ ఆసుపత్రిలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్ పల్లి ప్రింట్ మీడియా సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఐజేయు అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ మంచివాడు మనలో ఒకడు సాటి జర్నలిస్టును కోల్పోవడం చాలా బాధాకరం అని అన్నారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని వేడుకుంటున్నామని అన్నారు. మన మధ్యలో ఉన్నవాడు మహమ్మద్ ఫిరోజ్ ఖాన్ జ్ఞాపకార్థం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని అన్నారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ బూరం సంజీవ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ , అఫ్రోజ్, సంయుక్త కార్యదర్శి పింజరీ శివకుమార్,కార్యవర్గ సభ్యులు కుర్ర రాజేందర్ , మహేందర్ హైమద్ పట్టణ కౌన్సిలర్లు నరేష్, కాజా అజీమ్, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నాగర్‌కర్నూల్ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో అక్రమ డిప్యుటేషన్లపై గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్‌కు ఫిర్యాదు :ఆర్టీఐఎస్ఎస్' జాతీయ అధ్యక్షుడు కె. బాబురామ్ నాయక్

- తక్షణ విచారణ జరిపి, అక్రమ డిప్యుటేషన్లు రద్దు చేస్తామని వి. సర్వేశ్వర్ రెడ్డి సానుకూల హామీ

జన సముద్రం న్యూస్ మే 18.దేవరకొండ.జిల్లా. నల్గొండ




రైట్ టు ఇన్ఫర్మేషన్ సేవా సొసైటీ (ఆర్టీఐఎస్ఎస్) జాతీయ అధ్యక్షుడు కె. బాబురామ్ నాయక్ ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్‌లోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనరేట్ కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్ వి. సర్వేశ్వర్ రెడ్డి ని కలిసి, నాగర్‌కర్నూల్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ, అశాస్త్రీయ డిప్యుటేషన్లపై రాతపూర్వక ఫిర్యాదు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ జాతీయ అధ్యక్షుడు కె. బాబురామ్ నాయక్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి (డిటిడిఓ) నిబంధనలను పూర్తిగా పక్కనబెట్టి, కొందరు ఉపాధ్యాయుల వ్యక్తిగత అనుకూలతల కోసం (కన్వీనియన్స్) అక్రమంగా డిప్యుటేషన్లు ఇస్తూ గిరిజన విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. జిల్లా అధికారి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, కొందరు ఉపాధ్యాయులకు వారి సొంత అనుకూలతలను బట్టి డిప్యుటేషన్లు ఇవ్వడం వల్ల కొన్ని పాఠశాలల్లో ఒకే సబ్జెక్టుకు చెందిన ఇద్దరు ముగ్గురు ఉపాధ్యాయులను వార్డెన్లుగా లేదా అదనపు సిబ్బందిగా ఒకే దగ్గర కేటాయించడం జరుగుతోందని, ఇలా అవసరానికి మించి ఒకే చోట సిబ్బందిని ఉంచడం వల్ల ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవడమే కాకుండా, పరిపాలనా లోపం స్పష్టంగా కనిపిస్తోందని ధ్వజమెత్తారు. ఈ అశాస్త్రీయ డిప్యుటేషన్ల కారణంగా జిల్లాలోని మరికొన్ని పాఠశాలల్లో అసలు సబ్జెక్ట్ ఫ్యాకల్టీ లేకుండా పోయారని, దీనివల్ల కొన్ని స్కూళ్లు మూతపడే (క్లోజ్) పరిస్థితికి వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులకు స్కూల్ అసిస్టెంట్లు అందుబాటులో లేకపోవడం వల్ల వారి ఫలితాలు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని, రెగ్యులర్ ఉపాధ్యాయులను వార్డెన్ల పేరుతో వేరే చోట్లకు పంపడం వల్ల విద్యా వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందని నిరసన వ్యక్తం చేశారు. దీనితో పాటు కల్వకుర్తి, జంగంరెడ్డిపల్లి, మన్ననూర్, ఉడిమిల్ల, చెంచుగూడం, లింగాల, నార్లాపూర్, లింగాల, మన్ననూర్ వంటి బాలికల పాఠశాలల్లో కేవలం మహిళా సిబ్బంది ఉండాలన్న నిబంధనను పక్కన పెట్టి, పురుష సిబ్బందిని కొనసాగించడం విద్యార్థినుల భద్రతకు ముప్పుగా మారిందని, ఈ అక్రమ కేటాయింపులపై వెంటనే విచారణ జరిపి మహిళా సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారి నిబంధనలను పక్కన పెట్టి, కేవలం పక్షపాత ధోరణితోనే పోస్టింగ్స్ ఇస్తున్నారని, ఈ అక్రమ డిప్యుటేషన్లన్నింటినీ రద్దు చేసి, ఉపాధ్యాయులను తక్షణమే వారి అసలు పోస్టింగ్ స్థానాలకు పంపినప్పుడే గిరిజన విద్యార్థులకు విద్యాపరంగా న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.

?'ఆర్టీఐఎస్ఎస్' ప్రతినిధులు సమర్పించిన ఈ లోతైన ఫిర్యాదుపై గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ వి. సర్వేశ్వర్ రెడ్డి అత్యంత సానుకూలంగా స్పందించారు. నివేదికలోని అన్ని అంశాలను నిశితంగా పరిశీలించిన ఆయన, గిరిజన విద్యార్థుల విద్యతో మరియు బాలికల భద్రతతో ఆడుకుంటే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో జరిగిన ఈ అక్రమ డిప్యుటేషన్లు మరియు కేటాయింపులపై తక్షణమే లోతైన విచారణ జరిపిస్తామని, విధివిధానాలను ఉల్లంఘించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారికంగా హామీ ఇచ్చారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అక్రమ డిప్యుటేషన్లను తక్షణమే రద్దు చేసి, ఉపాధ్యాయులు ఎక్కడైతే నియమించబడ్డారో అక్కడే విధులు నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. అడిషనల్ డైరెక్టర్ సానుకూల స్పందనపై హర్షం వ్యక్తం చేస్తూనే, ఒకవేళ గిరిజన బిడ్డల విద్యా హక్కులను రక్షించడంలో నిర్లక్ష్యం వహించి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తే కమిషనరేట్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున నిరసన తెలపాల్సి వస్తుందని బాబురామ్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 'ఆర్టీఐఎస్ఎస్' ముఖ్య ప్రతినిధులు, సొసైటీ సభ్యులు మరియు గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నామాలపాడు చెక్‌పోస్ట్‌ను సందర్శించిన చేసిన జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 18



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం నామలపాడు లో బక్రీద్ పండుగ నేపథ్యంలో అక్రమ పశువుల రవాణా నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన బయ్యారం మండలం నామాలపాడు చెక్‌పోస్ట్‌ను జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. చెక్‌పోస్ట్ వద్ద అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లు, వాహనాల తనిఖీ విధానం, విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది పనితీరును పరిశీలించారు.

ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులతో మాట్లాడిన ఎస్పీ, అక్రమంగా పశువుల తరలింపును పూర్తిగా అడ్డుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా రాత్రి సమయంలో అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు.

రాత్రి వేళల్లో విధులు నిర్వహించే సిబ్బంది తప్పనిసరిగా రేడియం జాకెట్లు ధరించాలని, టార్చ్ లైట్లు, బ్యారికేడ్లు మరియు కమ్యూనికేషన్ పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహించే సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా సమన్వయంతో పనిచేయాలని, స్థానిక పోలీస్ స్టేషన్‌లతో నిరంతరం సమాచారం పంచుకోవాలని తెలిపారు. పశువుల రవాణాకు సంబంధించిన సరైన పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

బక్రీద్ పండుగ ప్రశాంత వాతావరణంలో జరగేందుకు జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టామని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.

# భీమారంలో 316 కిలోల నకిలీ పత్తి విత్తనాల పట్టివేత,

**●అక్రమ దందాలకు పాల్పడితే కఠిన చర్యలు, నకిలీ పత్తి విత్తనాల నిందితులపై పిడి యాక్ట్ నమోదు,**

**●ట్రాన్స్ పోర్టు సంస్థలకు నోటీసులు జారీ,**

**●మంచిర్యాల డి.సి.పి ఏ. భాస్కర్,(ఐపీఎస్)**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే18,2026:**

మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో 316 కిలోల ప్రభుత్వ నిషేధిత నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నట్టు మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్, అన్నారు, సోమవారం రోజున జైపూర్ ఏసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నకిలీ పత్తి విత్తనాల కేసుకు సంబంధించిన వివరాలను జైపూర్ ఎసిపి ఆరే వెంకటేశ్వర్లు, జైపూర్ సిఐ కె, నవీన్ కుమార్, చెన్నూర్ సీఐ బన్సీలాల్, జైపూర్ ఎస్సై ఎల్. భూమేష్, భీమారం ఎస్సై ఏ. రాజేందర్, చెన్నూర్ వ్యవసాయ శాఖ అధికారి యామిని, భీమారం వ్యవసాయ శాఖ అధికారి ఏ. సుధాకర్ తో కలిసి వెల్లడించారు, మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్, మాట్లాడుతూ భీమారం గ్రామానికి చెందిన పెనుకుల రవి, అనే వ్యక్తి నకిలీ పత్తి విత్తనాల వ్యాపారం చేస్తున్నట్టు 17-05-2026 తేదీన భీమారం పోలీసులకు నమ్మదగిన సమాచారం అందగా భీమారం ఎస్సై ఏ. రాజేందర్, భీమారం మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ. సుధాకర్, ఇద్దరూ పంచులు, పోలీస్ సిబ్బందితో కలిసి పెనుకుల రవి ఇంటికి వెళ్లి తనిఖీ చేయగా అక్కడ నకిలీ పత్తి విత్తనాలు కలిగిన ఏడు సంచులను గుర్తించారని, వెంటనే పంచుల సమక్షంలో విచారించగా అతను తన వివరాలు పెనుకుల రవి, తండ్రి పేరు రాజమల్లు, కులం, బోయ, వృత్తి వ్యవసాయమని, నివాసం ఇప్పల బొగడ భీమారం అని అధికారులకు తెలిపారని, గత సంవత్సరం పెనుకుల




రవికి, తాండూర్ మండలానికి చెందిన సుబ్బారావు, ఆంధ్ర ప్రాంతం ఒంగోలుకు చెందిన సుబ్బారావుతో పరిచయం ఏర్పడిందని, వారు అతనికి నకిలీ పత్తి విత్తనాల గురించి వాటిని రైతులకు అమ్మితే వచ్చే ఆదాయం లాభాల గురించి తెలుపగా అప్పటికే అతను ఆర్థిక ఇబ్బందులతో ఉండటం వలన గత సంవత్సరం కొన్ని విత్తనాలను వారి వద్ద నుండి కొనితెచ్చి స్థానికంగా రైతులకు విక్రయించి లాభాలు పొందడంతో, ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో కూడా నకిలీ పత్తి విత్తనాలను కిలోకు 1500, వందల రూపాయలకు కొని రైతులకు ఇవి మంచి రకానికి చెందిన విత్తనాలని, వీటిని చేనులలో పెట్టడం ద్వారా అధిక దిగుబడి వస్తుందని మోసపూరిత మాటలు చెప్పి కిలోకు 3 000 వేల రూపాయలకు విక్రయించినాడని, లాభం బాగా రావడంతో నకిలీ పత్తి విత్తనాల వ్యాపారం చేసి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో కొన్ని రోజుల క్రితం 150 కేజీల పత్తి విత్తనాలను పరారీలో ఉన్న రెండవ నిందితుడి వద్ద కొనుగోలు చేసి ప్యాసింజర్ ఆటోలో ఎవరికి అనుమానం రాకుండా 50 కేజీల చొప్పున మూడుసార్లు తెచ్చి అందులో నుండి నకిలీ పత్తి విత్తనాలను కొంత మంది స్థానిక రైతులకు అమ్మగా మిగిలిన వాటిని భీమారంలోని అతని ఇంట్లో నిలువ ఉంచినట్టు, అదేవిధంగా కేసులో మూడవ నిందితునిగా ఉన్న వ్యక్తి వద్ద 12-05-2026 తేదీన ఫోన్ ద్వారా సంప్రదించి 200 కేజీల నకిలీ పత్తి విత్తనాల కోసం అడ్వాన్స్ గా,80,000 వేల రూపాయలను కట్టగా అతను నవత ట్రాన్స్పోర్ట్ ద్వారా అయితే ఎవరికి అనుమానం రాదు అని చెప్పి పంపించగా, అవి పెనుకుల రవికి 17-05-2026 తేదీన చేరగా వాటిని రైతులకు విక్రయించాలని ఆలోచనతో సిద్ధంగా ఉంచగా పోలీస్ వారికి సమాచారం రావడంతో పట్టుకున్నామని, అతని ఇంట్లో సుమారుగా ఏడు సంచుల్లో మొత్తం 316 కిలోల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనపరుచుకోవడం అయినది వీటి విలువ సుమారుగా 9,48,000 ఉంటుందని




నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని, మిగతా ఇద్దరు నిందితులను కూడా త్వరలోనే పట్టుకుంటామని, నకిలీ పత్తి విత్తనాలు వాడడం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట యొక్క దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయని, అదేవిధంగా నకిలీ పత్తి విత్తనాలు వాడడం వల్ల పర్యావరణం పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంటుందని, హెచ్ టి (బీటీ-3) విత్తనాలను వాడడం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉందని, రైతులు ప్రభుత్వం సరఫరా చేసే పత్తి విత్తనాలను వాడాలని అదేవిధంగా లైసెన్స్ అనుమతి పొందిన పెర్టిలైజర్ దుకాణాల్లో మందులను తీసుకొని రసీదును తప్పకుండా తమ వద్ద ఉంచుకోవాలని, రైతులు దళారుల మాయ మాటలు నమ్మి నకిలీ పత్తి విత్తనాల భారీ నుండి మోసపోకుండా ఉండాలని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా గ్రామాల్లో ఎక్కడైనా నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లు గాని విక్రయిస్తున్నట్లు, గాని సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ జా,( ఐపీఎస్) ఆదేశాలతో భీమారంలో నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన భీమారం ఎస్సై ఏ. రాజేందర్, సిబ్బంది పి. మల్లయ్య, హెడ్ కానిస్టేబుల్, కె. రమేష్, ఎన్. మహేందర్, జయ కృష్ణ, నైతం అశోక్, హోంగార్డ్ సంతోష్ , సదాశివ్, శ్యామ్ ను అందించారు, ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్, (ఐపీఎస్) జైపూర్ ఎసిపి ఏ. వెంకటేశ్వర్లు, జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్, చెన్నూరు సిఐ బన్సీలాల్, జైపూర్ ఎస్సై భూమేష్, భీమారం ఎస్సై ఎ. రాజేందర్, భీమారం, చెన్నూర్, వ్యవసాయ శాఖ ఏవోలు యామిని, సుధాకర్, పాల్గొన్నారు

## వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాల కొరకు అర్జీలు పెట్టుకునే గిరిజనులకు సత్వరమే అందేలా సంబంధిత యూనిట్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యూనిట్ అధికారులకు ఆదేశించారు.

**జనసముద్రం న్యూస్ మే 18 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

సోమవారం నాడు ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి దరఖాస్తులను ఫిర్యాదులను సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ డి సి ఆనంద్ కుమార్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏడిఎంహెచ్వో సైదులతో కలసి స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించారు. ఏజెన్సీ ఏరియాలోని పలు మండలాలు, గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో గిరిజనులు హాజరై తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను పి ఓ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పి ఓ మాట్లాడుతూ గిరిజనుల సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని అన్నారు. ప్రతి దరఖాస్తును బాధ్యతాయుతంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల యూనిట్ అధికారులను ఆదేశించారు. తక్షణ పరిష్కారం సాధ్యమయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. గిరిజనుల ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం, జాప్యం చోటుచేసుకోకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షణ నిర్వహించాలని తెలిపారు.



సమస్యల వెనుక ఉన్న మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని యూనిట్ అధికారులకు సూచించారు. గిరిజనుల సేవలో పారదర్శకత, బాధ్యతాయుత ధోరణితో పనిచేయాలని తెలిపారు. గిరిజనులు తమ వినతులతో పాటు అవసరమైన ఆధార పత్రాలను సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. గిరిజన దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు గిరిజనులకు మరింత చేరువ కావాలని, గిరిజనుల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం అందించేందుకు అన్ని శాఖల యూనిట్ అధికారులు సమిష్టిగా పనిచేయాలని ఐటీడీఏ పీవో ఆదేశించారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలో పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, పోడు పట్టాలలో పేర్లు మార్పు కొరకు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, ఇందిరా గిరిజన వికాసం పథకము ద్వారా బోర్లు వేయించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట



కొరకు, నూతనంగా ఇసుక మరియు మత్స్య సొసైటీలు ఏర్పాటు కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక అభివృద్ధి కల్పించుట కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు సమర్పించారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సున్నం రాంబాబు, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, పి వి టి జి అధికారి గన్యా, ఎల్ టి ఆర్ డి టి మనిధర్, మిషన్ భగీరథ ఏ ఈ ఈ నారాయణరావు, హౌసింగ్ ఏఈ హేమంత్, ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ, మేనేజర్ ఆదినారాయణ, ఇతర శాఖల సిబ్బంది నరేందర్, లింగా నాయక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో మంత్రి పొన్నం విఫలం

**-మంత్రిగా నియోజకవర్గ రైతులకు చేసింది ఏమీ లేదు**

**-ధాన్యం కొనుగోళ్లపై కనీసం రివ్యూ చేయకపోవడం విడ్డూరం**

**-వడ్లు,మక్కలు, సన్ఫ్లవర్ తక్షణమే కొనుగోలు చేయాలి**

**-హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్**

**జన సముద్రం న్యూస్ కోహెడ, మే 18; (కోహెడ ప్రసాదరావు)**



హుస్నాబాద్ నియోజకవర్గంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయించడంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఘోరంగా విఫలమయ్యాడని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలం పందిళ్ళ గ్రామ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర పారాబాయిల్డ్ మిల్లుతోపాటు సమీపంలోని పలు రైస్ మిల్లులను ఆయన సందర్శించి ధాన్యం నిలువలు, కొనుగోళ్లపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ, హుస్నాబాద్ లో ఎన్నో మార్పులు చేస్తానని, ఇది ప్రజా ప్రభుత్వమని, రైతు ప్రభుత్వం అని నిరంతరం ప్రకటనలు చేసే మంత్రి నియోజకవర్గంలో జరుగుతున్న ధాన్యం, మక్కలు, పొద్దు తిరుగుడు కొనుగోళ్లపై ఇప్పటివరకు కనీసం జిల్లా స్థాయి అధికారులతో రివ్యూ నిర్వహించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు ఎన్నడు కూడా తమ పంటను విక్రయించడంలో ఇబ్బందులు పడలేదన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి చెందుతుందన్నారు. గతేడాది ధాన్యం నిలువలే రైస్ మిల్లుల్లో ఉన్నందున ప్రస్తుతం కొనుగోలు జరగడం లేదన్నారు. మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ మిల్లుల్లో ఉన్న పాత స్టాకును ఖాళీ చేయించడంలో నిర్లక్ష్యం చేయడం వల్లే కొత్త స్టాకును మిల్లు యజమానులు తీసుకోలేకపోతున్నారని అన్నారు. ఒక మంత్రి ప్రాతినిథ్యం వహించే నియోజకవర్గం లోని రైతులే ఇంత ఇబ్బందులకు గురవుతున్నారంటే సాధారణ నియోజకవర్గాల్లో రైతుల పరిస్థితి ఏమిటో అర్థమవుతుందన్నారు. వెంటనే మంత్రి పొన్నం స్పందించి జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో రివ్యూ నిర్వహించి హుస్నాబాద్ నియోజకవర్గంతో పాటు జిల్లాలో వడ్లు, మక్కలు, పొద్దు తిరుగుడు పంటలను వెంటనే కొనుగోలు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. రోహిణి కార్తె సమీపిస్తున్నదని, వానాకాలం పనులకు సన్నద్ధమవుతున్న రైతులకు ఇంకా వడ్లు అమ్ముకునే పరిస్థితి లేకపోవడం దారుణం అన్నారు. వెంటనే స్పందించి కొనుగోలు వేగవంతం చేయకుంటే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వందరోజుల పనులను పరిశీలించిన దెందుకూరు గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు గారు

**●దెందుకూరు చెరువులో ముమ్మరంగా ఉపాధి హామీ పనులు**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర మే 18,**







మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా దెందుకూరు గ్రామం సర్పంచ్ వందరోజుల పనులను దగ్గరుండి పర్యవేక్షించారు ఉదయం 9 నుండే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన ఉపాధి కార్మికులకు సర్పంచ్ జాగ్రత్తలు తీసుకోవాలని మంచినీళ్లు మజ్జిగ ఎక్కువ తీసుకోవాలని సూచించారు
సర్పంచ్ ఒక్కసారి గా ఆకస్మికంగా రావటంతో ఉపాధి కార్మికులు సంతోషంగా ఆయనతో కలిసి ఫోటోలు దిగారు
సర్పంచ్ వెంట పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు

# అధిక జేష్ఠ మాసం... ప్రాశస్త్యం

**●మూడేళ్ల కు ఒకమారు అధికమాసం**

**●పురుషోత్తమ మాసములో దేవతారాధన ముక్తిప్రదం**

**జన సముద్రం న్యూస్,కోహెడ మే 18: ( కోహెడ ప్రసాదరావు)**

చాంద్రమాన పద్ధతిలో మూడు సంవత్సరములకు ఒకమారు అధికమాసము వస్తుంది. చాంద్రమాన పద్ధతిలో సంవత్సరమునకు 354 రోజులు కాగా ఆంగ్లమానములో 365 రోజులు ఉంటుంది. ఈ రెండింటి మధ్య వ్యత్యాసము 11 రోజులు కాగా అలా మూడు సంవత్సరములు తర్వాత 33 రోజులు అదనంగా రావడం వల్ల అధికమాసంలో చేర్చడం సంప్రదాయమయ్యింది. ఏ తెలుగు మాసంలోనైతే రెండు పౌర్ణమి ఏర్పడతాయో ఆ మాసాన్ని అధికమాసంగా జ్యోతిష శాస్త్రం పేర్కొన్నది. ఈ కోవలో ప్రస్తుత పరాభవనామ సంవత్సరములో జేష్ఠ మాసం అధికమయ్యింది. 2026 మే 17 నుంచి జూన్ 15 వరకు వచ్చే మాసాన్ని అధిక జ్యేష్ఠ మాసం గాను నిర్ణయించారు. ప్రతి అధిక మాసాన్ని పురుషోత్తమ మాసం గాను పిలుస్తారు. ఆధ్యాత్మికంగా ఈ పురుషోత్తమ మాసం అత్యంత విశిష్టమైనది. ఇది మూడేళ్లకొకసారి వస్తుంది. సూర్య సంక్రాంతి లేని ఈ పవిత్ర మాసంలో శ్రీమహావిష్ణువు పూజ, జపతపాలు, దానధర్మాలు చేయడం వల్ల విశేష ఫలం, పుణ్యం లభిస్తుందని నమ్మకం. ఈ కాలంలో కొత్త శుభకార్యాలు నిషిద్ధం.

పురుషోత్తమ మాసం:
ఈ మాసానికి అధిపతి శ్రీమహావిష్ణువు. అందుకే దీనిని 'పురుషోత్తమ మాసం' అని పిలుస్తారు.
పాప నివారణ: ఈ నెలలో చేసే పూజలు, దానాలు, ఉపవాసాలు జన్మజన్మల పాపాలను తొలగించి, మోక్షాన్నిప్రసాదిస్తాయి .దానధర్మాలు: దీపదానం, వస్త్రదానం, అన్నదానం వంటివి చేయడం అత్యంత ఫలప్రదం. ఆధ్యాత్మిక వృద్ధి: ఇది లౌకిక సుఖాల కంటే ఆధ్యాత్మిక చింతనకు, యోగా, ధ్యానానికి చాలా మంచి సమయం. ఏం చేయాలి? ఏం చేయకూడదు? నిషిద్ధం: కొత్త ఇళ్లు, పెళ్లిళ్లు, వివాహ నిశ్చితార్థాలు, వ్రతాలు వంటి శుభకార్యాలు, శుభప్రదమైన ప్రయాణాలు చేయకూడదు.
ఆచరణీయాలు: విష్ణు సహస్రనామ పారాయణ, శ్రీమద్భాగవత పారాయణ, శ్రీకృష్ణ పూజ, దానధర్మాలు ఆచరించాలి. భోజన నియమాలు: సాయంత్రం సమయంలో ఉపవాసం లేదా ఒక్క పూట భోజనం చేయడం మంచిదని చెబుతారు. సూర్య సిద్ధాంతం ప్రకారం, ఏ చాంద్రమానంలో సూర్య సంక్రాంతి (సూర్యుడు ఒక రాశి నుంచి మరో రాశిలోకి మారడం) ఉండదో, ఆ నెలను అధిక మాసంగా పరిగణిస్తారు,అసంక్రాంతి మాసో అధికమాసః"

అధికమాస విధి విధానాలు
అధిక మాసమును మలమాసమని, పురుషోత్తమ మాసమని పిలిచెదరు. అధిక మాసములోఉపవాసము, ఏకభుక్తము,నక్త వ్రతము,అయాచితము,ధారణ పారణ వ్రతం, విష్ణుపంచక వ్రతము,అలవణ వ్రతము, లక్ష ప్రదక్షిణము, అయాచిత వ్రతము, లక్ష వత్తుల వ్రతము, దీప నమస్కారము, లక్ష పుష్పార్చన, అధఃశయనము, మౌనవ్రతము,ఇవన్నీ భగవత్ ప్రీతికరమైనందునచేయవలెను. 33 అపూపాలను (అరిసెలు) పళ్ళు, వెండి, బంగారము మొదలగు




దానాలు బ్రాహ్మణ సువాసినీలకు భోజనము, వాయనాల దానాలు నిష్కామముగా చేసినచో విశేష ఫలము లభించునుఅధిక మాసములో 33 దేవతలను వారి అంతర్యామి 33 భగవద్రూపాలను ఆరాధించాలి. 8 మంది వసువులు, ఏకాదశ రుద్రులు, ద్వాదశాదిత్యులు, ప్రజాపతి - ఆదిత్యుడు, వషట్కార నామక ఆదిత్యుడు. వీరిని అపూపాలలో ఆవాహన చేసి పూజించి దానము చేయాలి. బ్రహ్మాండాన్ని దానం చేసే శక్తి మానవునికి సాధ్యము కాదు. పురుషోత్తమ మాసములో ఇది సాధ్యము. 33 అరిసలను ఒక కంచు తట్టలో పెట్టి ఇంకొక కంచు తట్టను మూసిపెట్టి దానము చేసినవారికి బ్రహ్మాండ దాన ఫలము నిశ్చయముగా లభిస్తుంది. అధికస్య అధికం ఫలం అధిక మాసంలో విశేష దానాలుఅధిక మాసం సంపూర్ణముగా ముగిసేంత వరకూ తాంబూల దానం, బ్రాహ్మణ దంపతులకు చేసినచో దౌర్భాగ్యము నశించి సౌభాగ్య ప్రాప్తి కలుగును. ఒక నెల ఆఖండ దీపము శాంతము కాకుండా దీపారాధన చేయుట వలన అంధకారము నశించి జీవితము ప్రకాశవంతమై జ్ఞాన ప్రాప్తి కలుగును. సువాసినీ స్త్రీలు 33 వాయన దానాలు చేయుట వలన వంశాభివృద్ధి మరియు దీర్ఘ సౌమంగల్యము సిద్ధించును. ఇదేవిధముగా అనేక దానాలు చేయవచ్చు. 33 సంఖ్య అని చెప్పినది 33 కన్న తక్కువ కారాదన్న అభిప్రాయముతో చెప్పినదని తెలుసుకొనవలెను. అధికమాసములో శ్రీమద్భాగవత శ్రవణము చేయుటవలన పురుషోత్తముని అనుగ్రహము విశేషముగా లభించును. అధికమాసములో నిషిద్ధ కార్యములు
అనిత్యమనిమిత్తంచ దానం మహాదానం। ఆగ్నధానాధ్యరాపూర్వతీర్థయాత్రామరేక్షణం॥ దేవారామతటాకాదిప్రతిష్ఠాం మౌంజి బంధనం । ఆశ్రమ స్వీకృతం కామ్యవృషోత్సర్గంచ నిష్క్రమం॥ రాజ్యాభిషేకం ప్రథమం చూడాకర్మ వ్రతానిచ। అన్నప్రాశన మారంభం గృహాణాం చ ప్రవేశనం॥ స్నానం వివాహం నామాతిపన్నం దేవమహోత్సవం । వ్రతారంభం సమాప్తిం చ కామ్యకర్మచ పాప్మనాం ×। ప్రాయశ్చిత్తం చ సర్వ స్యమల మాసే వర్జయేత్॥ (బృహస్పతిః- స్మృతి ముక్తావళి) మహా దానములు, అగ్న్యాధానము, యజ్ఞము, ఉద్యానవనముల నిర్మాణము, చెరువుల నిర్మాణము, ఉపనయనము, సన్యాస స్వీకారము, జ్యోతిష్టోమాది కామ్యకర్మలు, పసిపిల్లలను మొదటి సారి ఇంటినుండి బయటకు తీసుకువెళ్ళుట, పట్టాభిషేక కార్యము, చౌలము, విశేష వ్రతాలు, అన్నప్రాశనము, గృహారంభము, గృహప్రవేశము, విశేష తీర్థస్నానము, వివాహము, నామకరణము, ప్రాయశ్చిత్త హోమాలు, ఈ కార్యములను అధికమాసములో చేయకూడదు.

## వరిగుంతం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**●మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, మే18,( జన సముద్రం న్యూస్):-**

కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేతలు ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగిందనీ మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేతలు పలు అంశాలను గురించి చర్చించారు ప్రకృతి వ్యవసాయం, వరి కోయలను కాల్చడం వలన జరిగే నష్టం,వరి పంటలో వచ్చే చీడ పీడ గురించి, మార్కెట్ ప్రేఫరెడ్ గురించి, సమతుల్య



ఎరువుల వినియాగం, మట్టి నమూనా సేకరణ గురించి వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ సైంటిస్ట్ డాక్టర్. పి. సతీష్ , డాక్టర్. సిహెచ్ రమ్యశ్రీ, సర్పంచ్ పుట్లగల్ల మోహన్, ఉపసర్పంచ్ బాంచ వీరేశం, రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారి పాల్గొన్నారు.

## అధికస్య అధికం ఫలం అధిక జ్యేష్టం ఆదివారం గోదావరి నదికి హారతి సమర్పించడం ప్రజలకు ఆయురారోగ్య ఐశ్వర్య ఫలాలను అందిస్తుంది. తెలియజేసిన పొరోహితులు.

**జన సముద్రం న్యూస్ మే 18 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

అధిక జేష్ఠ మాసం శుక్లపక్షం పాడ్యమిని పురస్కరించుకొని భక్తుల కోలహాలం జై జై ద్వనాలతో భద్రాచలం గోదావరి మాత నదిహారతి పురోహితుల మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా జరిగిందని పురోహితులు రా మావజ్జల రవికుమార్ అన్నారు.

ఆదివారం నాడు శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి స్నాన ఘట్టాల వద్ద జరిగిన నదీహారతి కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న దివ్య క్షేత్రం భద్రాద్రిలో గోదావరి తీరంలో అధిక జేష్ఠ మాసం ఆదివారంతో ప్రారంభమైనందున లోక కళ్యాణార్థం అధిక మాసంలో చేసే సత్కార్యాల వల్ల గోదావరి మాత, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శు భాశీస్సులతో ప్రజలకు ఆయురారోగ్య ఐశ్వర్య అభివృద్ధి జరుగుతుందని, ఈ అధిక మాసంలో చేస్తున్న గోదావరి హారతి వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన భక్తులకు తెలిపిన అనంతరం భక్తి గీతాలతో





భక్తుల జై శ్రీరామాయ నమః అని గోదావరి మాతకు జేజేలు పలికి శ్రీరామ స్మరణతో గోదావరి నదికి గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని అన్నారు.

అనంతరం పురోహితులు గోదావరి హారతి విశేషాలను ముందుగా వినిపించి, గణపతి పూజ, జైశ్రీరామ్ అలంకారంలో 108 ప్రమిదలతో దీపోత్సవం భక్తులనే స్పృశింప చేసి పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారని, పురోహితులు

శ్రీరామ అష్టోత్తరం పఠిస్తుండగా ఓం శ్రీ రామాయ నమః అంటూ108 సార్లు భక్తులచే శ్రీరామ నామ భజన అనంతరం ముందుగా సీతారామచంద్రస్వామి వారికి12 సార్లు హారతి ఇచ్చిన ఆనంతరం గోదావరి నదికి 21 సార్లు హారతిఇవ్వడం జరిగిందని, లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహాత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రామాను గ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు.

అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి, రవికుమార్ శర్మ, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం, నైవేద్యం, శనగలు భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి శ్రీ రాఘవేంద్ర బట్టల షాప్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పురోహితులు సత్య ప్రసాద్ శర్మ, కృష్ణమాచార్య, కదంబరి కృష్ణ శర్మ, రామాచార్యులు, కంజర్ల సుబ్రహ్మణ్యాచార్యులు, తేజ శర్మ, వీరభద్ర శర్మ, స్వచ్ఛంద సంస్థలు, మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్య మాధవరం కృష్ణారావు

**జనసముద్రశీ న్యూస్కూకట్ పల్లి ప్రతినిధి మే 19**

కూకట్పల్లి మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో జరిగిన జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు ,జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులతో సహా మేడ్చల్ జిల్లా ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కేపీహెచ్బీ లోని ఎన్టీఆర్ స్కూలుకు సంబంధించి ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభించామని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పనులు ఆగడంపై.. ఆ విషయమై ఎన్నోసార్లు కలెక్టర్కు నివేదించామని... ఆ స్థలాన్ని జిహెచ్ఎంసికి కేటాయించి. స్కూల్ నిర్మాణం పూర్తి చేసే విధంగా అధికారులకు సూచనలు ఇవ్వాలని ..సొంత నిధులతో స్కూల్ నిర్మిస్తామన్నా కూడా ముందుకు రావడం లేదని తెలిపారు ..అలాగే ఫతేనగర్ డివిజన్ అమృత తండాలో ఉంటున్న నిరుపేదలుకు కట్టిన డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని తెలిపారు. అలాగే కెపిహెచ్బి లో జిహెచ్ఎంసి స్థలాలలో కూడా హౌసింగ్ బోర్డు వారు బోర్డులు ఏర్పాటు చేస్తున్నారని.. ఇవి ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని సూచించారు. అలాగే ప్రశాంత్ నగర్ లోని హెల్త్



సెంటర్ నిర్మాణం కొరకు స్థలం కేటాయించామని ఇప్పటికే పనులు ప్రారంభించాలని అధికారులకు తెలిపామని. ఆ పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని .శ్రీ కెపిహెచ్బి లోని 100 పడకల ఆసుపత్రి పనులు వేగవంతం చేసే విధంగా చూడాలని.. దీనికి టెండర్లు కూడా పూర్తి చేసి గుత్తేదారిని కూడా నియమించడం జరిగిందని ఆసుపత్రి నిర్మాణం త్వరితగతిన పూర్తిచేస్తే నిరుపేదలకు ఉపయోగపడుతుందని.. అలాగే నియోజకవర్గంలోని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని పెండింగ్లో ఉన్న పనులు కూడా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఈ సమావేశంలో కోరారు..

## మంగంపేట బరైటీస్ పరిరక్షణకై 20న ఛలో ఏపీఎండిసి

**•పరిరక్షణ పోరాట కమిటీ కన్వీనర్ కందారపు మురళి పిలుపు**

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా రైల్వే కోడూరుకు జీవకర్రగా ఉన్న మంగంపేట బరైటీస్ మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని, బరైటీస్ పరిరక్షణకై పోరాట కమిటీ ఇటీవల ఏర్పడి పనిచేస్తున్నదని ఈ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన ఛలో ఏపీఎండిసి కార్యక్రమానికి పిలుపునిచ్చామని, రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పోరాట కమిటీ కన్వీనర్ కందారపు మురళి పిలుపునిచ్చారు. సోమవారం నాటి ఉదయం కందారపు మురళి రైల్వేకోడూరులో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కందారపు మురళి ప్రసంగిస్తూ మంగంపేట బరైటీస్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత నియోజకవర్గంలోని ప్రజలు, ప్రజాప్రతినిధులపై ఉందని రాజకీయాలకతీతంగా ఈ సమస్యను చూడాలని కోరారు.ఎగుమతులకు సంబంధించి గతంలో ఉన్న విధానాన్ని రద్దుచేసి విచ్చలవిడిగా పౌడర్ బదులు రాయిని ఎగుమతులు చేయటం వల్ల 20 ఏళ్లు నడవాల్సిన మంగంపేట పరిశ్రమ రెండేళ్లకే అదృశ్యమయ్యే పరిస్థితి దాపురించిందని ఈ కారణంగా ప్రజల్లో తీవ్రమైన ఆందోళన ఏర్పడిందని గుర్తు చేశారు. తక్షణం ప్రస్తుతమున్న విధానాన్ని రద్దుచేసి, స్థానిక ప్రజలను, వారి కుటుంబాలను ఆదుకునేటట్లుగా మార్పులు చేయాలని, పరిశ్రమ మనుగడను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే కోడూరు పట్టణంలో 170 కి పైగా పల్వరైజింగ్ మిల్లులు ఉన్నాయని, వీటిలో వేలాది మంది కార్మికులు పనిచేస్తున్నారని వివరించారు. ఏపీఎండిసి లో 600 మందికి పైగా ఉద్యోగులు ప్రత్యక్షంగానూ, పరోక్షంగా కొన్ని వేల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న అంశాన్ని విస్మరించరాదని అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి పుట్టపర్తిలో కేంద్ర మంత్రి తో కలిసి ఓ పరిశ్రమకు శంకుస్థాపన చేస్తూ రాయలసీమ భవిష్యత్తును తాము మార్చేస్తున్నామని ప్రకటించారని




మబ్బుల్లో నీళ్లు చూసి .... వంత ఒలక బోసుకోన అంటూ సినీ కవి రాసిన గేయాన్ని గుర్తు చేశారు. ఎప్పుడో వచ్చే పరిశ్రమల గురించి ముఖ్యమంత్రి గారు కలలు కనమని రాయలసీమ ప్రజలకు చెబుతున్నారని, ఉన్న పరిశ్రమను చంపేయటం సమంజసమా? అని ప్రశ్నించారు. నేటికీ వేలాదిమంది ఏపీఎండిసి పై ఆధారపడి జీవిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. మంగంపేట నిర్వాసితులకు ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాకపోవడం అన్యాయమన్నారు. నిల్వలు అయిపోతున్నాయని... రాష్ట్రంలోని 430 కేంద్రాలలో ఉన్న క్వారీలకు ఉద్యోగులను తరలించాలనే కుట్ర ప్రభుత్వం వద్ద ఉందని ఇది ఇక్కడి ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళనకు కారణం అవుతున్నదని అన్నారు. తాము చేస్తున్న విమర్శ సహేతుకమైనదని... ఇందులో దురుద్దేశాలు లేవని ప్రభుత్వానికి తాము నిర్మాణాత్మక సలహాలు ఇస్తున్నామని గుర్తు చేశారు. దేశీయ అవసరాల కోసం అరుదైన ఈ ఖనిజాన్ని వినియోగించాలని, రాయి బదులు పౌడర్ ను మాత్రమే అనుమతించాలని కోరారు. బల్క్ టెండర్ విధానాలను తక్షణం ఉపసంహరించాలని టన్ను ధర ఒక కంపెనీకి ?1188 స్థానిక మిల్లులకు ?1680 లకు అమ్మటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.

స్థానికులకు ఉపాధి కల్పిస్తున్న మిల్లు యజమానుల పట్ల కార్మికుల పట్ల వివక్ష చూపటం కాదా? అన్నారు. విదేశాలకు ఎగుమతి చేస్తున్న కంపెనీకి ?500లు తక్కువకు ఎందుకు ఇస్తున్నారు? ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక టన్ను ఖనిజం వెలికి తీయడానికి ?2000 రూపాయలకు పైగా ఖర్చు చేస్తూ ?1188 కే అమ్మటం వెనుక జరుగుతున్న అవినీతి, అక్రమాలపై సమగ్రమైన న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అందరికీ ఒకే ధరను నిర్ణయించటం సమంజసమని అన్నారు.

**ఉద్యమంపై నిర్బంధం తగదు...**

తప్పుడు విధానాలను ప్రశ్నిస్తున్న తమపై, తమ కార్యకర్తలపై ప్రభుత్వం నిర్బంధానికి పాల్పడుతున్నదని ఓ కంపెనీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న తీరు వివాదాస్పదంగా మారిందని కందారపు మురళి అన్నారు. తాము శాంతియుతంగా కార్యక్రమాలు చేస్తున్నామని, ప్రజలను భాగస్వాములను చేసి సంతకాలు సేకరించామని నియోజవర్గంలో ప్రజలు పరిశ్రమ మనుగడపై తీవ్ర ఆందోళనతో ఉన్నారని తమ పరిశీలనలో అర్థమైందని కందారపు మురళి అన్నారు. తాము చేస్తున్న పోరాటాలను నిలువరించడానికి పోలీసులను వినియోగించి బెదిరింపులకు పాల్పడ్డారని, ప్రజలు గుమికూడా వద్దని 30 యాక్ట్ ప్రకటించారని, సిపిఓ తనకు సంబంధం లేని ఆదేశాలను ఇచ్చారని, ఉద్యోగులను వారి కుటుంబాలను భయభ్రాంతులను చేయటానికి ప్రయత్నించారని తెలిపారు. కరపత్రాలు పంపిణీ చేస్తున్న తమ కార్యకర్తలపై ఎస్పీఎఫ్ పోలీసులు దాడులకు పాల్పడ్డారని గుర్తు చేశారు.

ప్రజల జీవితాలకు తోడ్పడే ఖనిజాభివృద్ధి సంస్థను కాపాడమని తాము ప్రభుత్వానికి విన్నవిస్తుంటే, తమపై నిర్బంధానికి పాల్పడటం ప్రభుత్వానికి సమంజసమా? అని కందారపు మురళి ప్రశ్నించారు. 20వ తేదీన తమకు ఆటంకాలు కల్పించవద్దని తాము శాంతియుతంగా నిర్వహించే ర్యాలీకి అనుమతి ఇవ్వాలని తమ వాదనలను ప్రభుత్వం వినాలని, తరువాత నిర్ణయం చేయాలని ప్రజాస్వామ్య వ్యవస్థలో కనీసం తాము చెప్పే విషయాలను వినకుండా తమ హక్కులను హరించేటట్టుగా ప్రవర్తిస్తే రాష్ట్రవ్యాపిత ఉద్యమంగా మార్చాల్సి వస్తుందని కందారపు మురళి ప్రభుత్వానికి తెలియజేశారు.

20న వేలాదిగా తరలిరండి...

మే 20వ తేదీ బుధవారం నాడు ఛలో ఏపీఎండిసి కార్యక్రమానికి ప్రజలు వేలాదిగా తరలిరావాలని, సంతకాల ప్రతిని సిపిఓ గారికి అందజేసేందుకు భాగస్వాములు కావాలని కందారపు మురళి విజ్ఞప్తి చేశారు.

కందారపు మురళి,
మంగంపేట బరైటీస్ పరిరక్షణ పోరాట కమిటీ కన్వీనర్

## లారీల కోసం రోడ్ ఎక్కిన రైతన్నలు....





**•లారీల డ్రైవర్ డబ్బుల డిమాండ్....**

**• అన్నదాతలను ఆగం చేస్తున్న లారీల యూనియన్..**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, మే18( సముద్రం న్యూస్):-**

లారీల కోసం రోడ్ ఎక్కిన రైతన్నలు... మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామ శివారులో సోమవారం రైతు వేదిక వద్ద మెదక్ - హైదరాబాద్ జాతీయ పోతంశెట్టిపల్లి సర్పంచ్ పాతూరి దయాకర్ రావు ఆధ్వర్యంలో రైతన్నలు రహదారిపై సుమారు రెండు గంటల పాటు రైతన్నలు లారీల కోసం రాస్తారోకో చేశారు. సుమారు 3500 వడ్ల సంచులు తూకం వేసి సుమారు ఐదు రోజులు గడుస్తున్నా ఒక్క లారీ రాకపోవడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. లారీలు ఎందుకు రావడం లేదని గ్రామ సర్పంచ్ దయాకర్ గౌడ్ లారీ యూనియన్ వాళ్లను నిలదీస్తే బయట మాకు 15000 రూపాయలు ఇస్తున్నారు మీరు 17000 నుంచి 20000 వేల రూపాయలు మాకు డబ్బులు ఇస్తేనే లారీలు వస్తాయంటూ లారీ యూనియన్ వాళ్లు రైతులకు తెలిపారు. రైతుల దగ్గర లారీ యూనియన్ వాళ్లు డబ్బులు డిమాండ్ చేస్తే అధికారులు ఏం చేస్తున్నారంటూ రైతన్నలు నిలదీశారు. కనీసం తూకం వేసి పెట్టిన వడ్ల సంచులను కూడా రైస్ మిల్లులకు చేరకపోవడంతో రేపు, మాపు వస్తాయంటూ చెబుతున్నారని రైతులు తెలిపారు. లారీలు రాకపోతే రేపు వందల మంది రైతులతో కలిసి మెదక్- హైదరాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారో నిర్వహిస్తామని గంటలపాటు నిర్వహిస్తామని, అవసరమైతే కేసులు పెట్టిన మేము వెనకాడ బొమ్మని రైతన్నలు తెలిపారు. విషయం తెలుసుకున్న కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మహిముద్దీన్, కొల్చారం తహాశీల్దార్ శ్రీనివాస్ చారి రైతులు ధర్నా చేస్తున్న రైతుల దగ్గరికి వెళ్లి రోడ్డుపై బైఠాయించినటువంటి రైతులకు నచ్చజెప్పి లారీలు వచ్చేలా చేస్తామంటూ హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దయాకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, సిద్ధిరాములు, యాదయ్య, మహిపాల్ , దినేష్ , దుర్గయ్య, రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రహదారి సమస్య కోసం వినుకొండ ఎమ్మెల్యే ను కలిసిన నాయకులు

**పుల్లల చెరువు, మే 19 ( జనసముద్రం ) మార్కాపురం**

- పల్నాడు జిల్లాల సరిహద్దు ప్రాంతమైన ముటుకుల - గుట్లపల్లి కి తారు రోడ్డు వేయించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, పల్నాడుజిల్లా వినుకొండ శాసన సభ్యులు జి.వి. ఆంజనేయులు ను పుల్లలచెరువు టిడిపి నాయకులు సోమవారం వినుకొండ లో కలిసి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ఆంజనేయులును టీడీపీ నాయకులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మార్కాపురం జిల్లా పరిధిలోని ముటుకుల గ్రామం నుండి మార్కాపురం బోర్డర్ వరకు అప్పటి మంత్రి ఆదిమూలపు సురేష్ హయం లో తారురోడ్డు వేశారని, కానీ మార్కాపురం జిల్లా బోర్డర్ నుంచి పల్నాడు జిల్లా



పరిధి లోని గుట్లపల్లి వరకు రహదారి బాగా లేదని అత్యవసర సమయంలో పుల్లలచెరువు మండలం నుంచి వినుకొండ ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందిగా ఉందని తెలిపారు. ఈ ప్రాంతం నుండి వేలాది మంది వ్యాపార నిమిత్తం, కళాశాలల్లో చదువుల కోసం, నరసరావుపేట గుంటూరు విజయవాడ పట్టణాలలోని వైద్యశాలలకు వెళ్లేందుకు, మరియు రాజధాని ప్రాంతానికి వెళ్లేందుకు ఈ రోడ్డు గుండా నిత్యం వెళుతుంటారని, మీ నియోజకవర్గ పరిధిలోని గుట్లపల్లి వరకు తారు రోడ్డు మంజూరు చేయించాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జి వి ఆంజనేయులు తారురోడ్డు మంజూరు చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆంజనేయులు ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కలిసిన వారిలో మండల టీడీపీ మాజీ కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, టీడీపీ సీనియర్ నాయకులు గజ్వల్లి భాస్కరరావు, కాపు నాయకులు కొత్త వెంకటేశ్వర్లు(చిన్న), తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునకొండ ఆఫీసులో అంతర్జాతీయ మ్యూజియం డే వేడుకలు.

జన
Daily News
www.ja
03 Ap
డ్రైనేజీలపై దృష్టి పెట్టండి సా

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి మే 18**

విజయపురి సౌత్ లోని మ్యూజియం ఆఫీసులో అంతర్జాతీయ మ్యూజియం డే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డ్యాం సి ఆర్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ జయచంద్ర నాయుడు, డా.శివకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, మిర్యాలగూడ రావడం జరిగింది.ఈ సందర్భంగా నాగార్జునకొండ మ్యూజియం ను రాబోవు రోజుల్లో ఇంకా అభివృద్ధి చేస్తామని భారత పురావస్తు శాఖ, అమరావతి సర్కిల్ సూపరింటెండెంట్ ఆర్కియాలజిస్ట్ దేవేంద్రనాద్ బోయి తెలిపారు.



ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన క్యురేటర్ కమల్ హాసన్, మ్యూజియం డే విశిష్టతను, మ్యూజియంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు.అనంతరం డ్రాయింగ్, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతులమీదుగా బహుమతి ప్రధానం జరిగింది.ఈ కార్యక్రమములో డీఈ సాంబశివకుమార్, సీనియర్ సిఏ ఢాకా రెడ్డి, ఎస్ఎస్ఏ ధనలక్ష్మి, హెచ్ఏ వెంకట నరేష్, సీఏ మల్లికార్జున, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసి తరలించిన ధాన్యం సి. ఎం. ఆర్, ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 18, 2026:**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, ఈ క్రమంలో రైస్ మిల్లర్లు ధాన్యం సి.ఎం.ఆర్. ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతు



సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా గోదాములు, రైస్ మిల్లులకు కేటాయించిన ప్రకారం తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో గత ఖరీఫ్ లక్ష్యాలు పూర్తి చేసిన రైస్ మిల్లర్లు ఈసారి కేటాయించిన ధాన్యం లక్ష్యాల సాధన ప్రారంభించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి లారీల ద్వారా తరలించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు త్వరగా దిగుమతి చేసుకోవాలని, రోజుకు 10 నుండి 15 లారీలు దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందు కొరకు అవసరమైన హమాలీల సంఖ్య పెంపొందించు కోవాలని, ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు తమకు కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని గోపాలపురంలో తానేటి వనిత నిరసన.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 18 ద్వారకాతిరుమల ప్రతినిధి.**


రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా సోమవారం గోపాలపురం మండల కేంద్రంలో నిరసన జ్వాలలు మిన్నంటాయి. పెంచిన ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మాజీ హోం మంత్రి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు మరియు నియోజకవర్గ ఇంచార్జ్ తానేటి




వనిత ఆధ్వర్యంలో భారీ శాంతియుత నిరసన ప్రదర్శన నిర్వహించారు. గోపాలపురం గ్రామంలోని ప్రధాన రహదారుల గుండా పార్టీ శ్రేణులతో కలిసి నడుచుకుంటూ వెళ్లిన వనితమ్మ, అనంతరం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వం పెంచిన ధరల వల్ల సామాన్యుడిపై మోయలేని భారం పడుతోందని, రవాణా ఖర్చులు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.నిరసన అనంతరం ఆమె నాయకులతో కలిసి స్థానిక ఎమ్మార్వోని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు తమ పోరాటం ఆగేది లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం దరఖాస్తుదారులకు ఇబ్బందులు

## ఎమ్మార్వోఎంపీడీవో కార్యాలయాల చుట్టూ బాధితుల ప్రదక్షణలు






**ఎల్కతుర్తి, మే 18:(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం (ఎన్ఎఫ్ బి ఎస్) కింద దరఖాస్తు చేసుకున్న ఎల్కతుర్తి మండలానికి చెందిన బాధితులు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పథకం లబ్ధి కోసం ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌ను ఆన్‌లైన్‌లో సమర్పించాలని ఎంపీడీవో కార్యాలయ అధికారులు కోరుతున్నారని బాధితులు తెలిపారు.అయితే ఎమ్మార్వో కార్యాలయంలో ఆన్‌లైన్ విధానంలో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీ చేయడం లేదని, మాన్యువల్ రూపంలో మాత్రమే అందిస్తున్నారని చెప్పారు. ఎమ్మార్వో కార్యాలయం ఇచ్చిన మాన్యువల్ సర్టిఫికెట్‌ను ఎంపీడీవో కార్యాలయ సిస్టమ్ స్వీకరించడం లేదని అధికారులు చెబుతున్నారని వాపోయారు.

దీంతో అర్హులైన కుటుంబాలు ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.కుటుంబానికి ఆధారమైన వ్యక్తిని కోల్పోయిన సమయంలో కేంద్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం అత్యవసరమైందని, కానీ సాంకేతిక సమస్యల కారణంగా లబ్ధి అందడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

సంబంధిత అధికారులు స్పందించి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ సమస్యను వెంటనే పరిష్కరించి, అర్హులైన కుటుంబాలకు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# యువత భాగస్వామ్యంతో విజయవంతమైన యోగ అవగాహన ర్యాలీ

**- ఆరోగ్యమే మహాభాగ్యం.. సి ఐ పులి రమేష్**
**- యోగాతో ఆరోగ్యం...ఎంపీడీవో ఎన్ విజయ్ కుమార్**






**ఎల్కతుర్తి, మే 18 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఎల్కతుర్తి మండల కేంద్రంలో యోగ కార్యక్రమం మరియు అవగాహన ర్యాలీ నిర్వహించారు. గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ మెమో నెం.2304/26 స్పోర్ట్స్ మేరకు సోమవారం ఉదయం 6 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో యోగ కార్యక్రమం నిర్వహించి ఆరోగ్యం, వ్యాయామం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం ఉదయం 7 గంటలకు మండల కార్యాలయం నుండి బస్టాండ్ సర్కిల్ వరకు భారీ అవగాహన ర్యాలీ చేపట్టారు.ర్యాలీలో యువతీ యువకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వార్డు సభ్యులు, యూత్ వాలంటీర్లు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యూత్ క్లబ్ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ పులి రమేష్ మాట్లాడుతూ... యోగ వల్ల శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు.

ప్రతి ఒక్కరూ యోగ, వ్యాయామాలను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్, సీఐ పులి రమేష్, ఎస్సై నర్సింగరావు, గ్రామ సర్పంచ్ మునిగడప లావణ్య, అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వయం సహాయక సంఘాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు





**గన్నవరం.జన సముద్రం ప్రతినిధి సురేష్**

మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ సంప్రదాయాల ప్రకారం స్వామివారిని దర్శించుకున్న యార్లగడ్డ ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి వేదాశీర్వచనం అందజేయగా, దేవస్థాన అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపైన ఉండాలని ఆకాంక్షించారు.

# ప్రజా సమస్యల పరిష్కారవేదిక నుండి అర్జీ లు స్వీకరణ






**నెల్లూరు, మే 18, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

సోమవారంకలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్న ,కలెక్టర్ హిమాన్షు శు క్లా,జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ ,తెలుగు గంగ ప్రత్యేక అధికారులు కేశవర్ధన్ రెడ్డి, వంశీకృష్ణ ,ఐటిడిఏ పిఓ శ్రీనివాసరావు ,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగ శేఖర్ తదితరులు

# టీడీపీ పార్టీ అధికారంలోకి వస్తే పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గిస్తామని చెప్పిన చంద్రబాబు,లోకేష్ లు ఎందుకు నోరు మెదపటంలేదు

## గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి డిమాండ్.




**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

ఎన్నికల సమయంలో పెట్రోలు డీజిల్ ధరలు మేము అధికారంలోకి వస్తే తగ్గిస్తాము అన్నా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, మంత్రి నారా లోకేష్ లు పెట్రోలు డీజిల్ ధరలు పెరిగితే నోరు మెదపటం లేదే నని గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి ప్రభుత్వంన్నీ ప్రెస్ ద్వారా డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ ధరలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వ తీసుకున్న నిర్ణయం పట్ల రాష్ట్రప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, రవాణా ఖర్చులు పెరిగి సామాన్య మరియు మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ సమయంలో ఇంధన ధరల పెంపు ప్రజలపై మరింత భారంగా మారిందన్నారు.గతఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గిస్తామని, ప్రజలపై భారం మోపబోమని మేనిఫెస్టోలో ప్రత్యేకంగా హామీ ఇచ్చారు అన్నారు. గత ప్రభుత్వ కాలంలో పెట్రో ధరల అంశంపై తీవ్ర విమర్శలు చేసిన నాయకులు ఇప్పుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ధరలను పెంచడం ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలకు విరుద్ధంగా తీసుకున్న ఈ నిర్ణయం పూర్తిగా ప్రజా వ్యతిరేక చర్య అని ఆమె పేర్కొన్నారు. పైగా దేశంలో అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో అత్యధికంగా లీటరు పెట్రోలు రూ 113.62లు డీజిల్ రూ 101.24 కి పెంచిన ఘనత ఒక్క ఈ అబద్దాల తండ్రి కొడుకులేనని రుజువు చేశారు జెడ్పీటీసీ గారు అన్నారు.ఓడయెక్కిదాక ఓడ మల్లయ్య, ఓడ దిగిన తరువాత అనే సామెతలాగా చేస్తున్నారు అని ఆమె అన్నారు.ఏ మాత్రం అయినా వారికి చిత్త శుద్ధి ఉంటే పెంచిన ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ ధరలకు వ్యతిరేకంగా అన్ని వర్గాలు, పార్టీల, ప్రజలు ఖండించాలని ఆమే ఒక ప్రకటనలో కోరారు.

# పెట్రోల్ డీజిల్ ధరలను నిరసిస్తూ1000 వెయ్యి మందితో నెల్లూరు బార్కాస్ నుంచి కలెక్టరేట్ వరకు వైయస్సార్సీపి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ







**- ప్రజా నిరసనలతో కిక్కిరిసిన కలెక్టరేట్ ప్రాంగణం.**
**- రిక్షా తొక్కుతూ వినూత్న రీతిలోనిరసన తెలియజేసిన జిల్లా అధ్యక్షులు కాకాణి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి**
**- పెట్రోల్, డీజల్ ధరలు తగ్గించాలంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనెల్లూరు కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమంలోవైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డితో కలిసి, పాల్గొన్న ఎమ్మెల్సీపర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**

**నెల్లూరు, మే 18, జనసముద్రం జిల్లాప్రతినిధి**

ఈ సందర్భంగా నెల్లూరు బార్కాస్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు ప్రజలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు.

అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డివైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖరరెడ్డి. చేరుకొని డి ఆర్వోకు మెమోరాండం అందజేశారు.

పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే.. వ్యాట్ ను తగ్గించి.. పెట్రోల్ డీజిల్ ధరలు. సామాన్య ప్రజలను భారం కాకుండా చూడాలని కోరారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకపక్క ఇంధన పొదుపు అంటూనే.. పెట్రోల్ డీజిల్ ధరలను మాంతంగా పెంచేసి,సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని జిల్లా అధ్యక్షులుకాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు.

పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలతో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ఈ క్రమంలో సామాన్యుడు బ్రతికే పరిస్థితి లేకుండా పోయిందన్నారు.

తక్షణమే చంద్రబాబు నాయుడు పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలపై,వ్యాట్ ను.. తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశా

గత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం సామాన్యులకు చుక్కలు చూపిస్తుంది. ధరలు నియంత్రణలోకి తీసుకొస్తాం అంటూనే.. మొదట విద్యుత్ చార్జీలను ప్రభుత్వం.. అమాంతంగా పెంచేసిందని మండిపడ్డారు.



చంద్రబాబు నాయుడు, లోకేష్ ప్రభుత్వంలోకి రాకముందుపెట్రోల్ డీజిల్ ధరలను తగ్గిస్తామని చెప్పి.. ఈరోజు తగ్గించకపోగా.. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈరోజు పెట్రోల్ డీజిల్ ధరలను ఆంధ్రప్రదేశ్లో అమాంతంగా పెంచేసారని ధ్వజమెత్తారు.

ఎక్కడా లేని విధంగా ఈ రోజు ఆంధ్రప్రదేశ్ లో పెట్రోల్ 120 రూపాయలకు పైగా,డిజల్ 103 రూపాయలకు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఈ పెట్రోల్ డీజిల్ ధరలు అమాంతంగా పెరిగిపోవడంతో నిత్యవసర వస్తువులు, గ్యాస్, ధరలు కూడా పెరిగిపోయి సామాన్యుడు.. బ్రతికే పరిస్థితి లేకుండా పోయిందన్నారు.

ఈరోజు ప్రభుత్వంగ్యాస్, పెట్రోల్ డీజిల్, విషయంలో కృత్రిమ కొరతను సృష్టిస్తూ వాటిని ప్రజలు అధిక ధరలకు కొనుగోలు చేసే విధంగా ఒత్తిడి తీసుకురావడం దుర్మార్గం అన్నారు.

ఈరోజు ప్రభుత్వం సామాన్యులనుఎలా మోసం చేస్తుందో ప్రజలందరూ అర్థం చేసుకుంటున్నారని అన్నారు.

చంద్రబాబు నాయుడు తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, పెన్షన్నుంచి అందిస్తానని చెప్పి ఈరోజు వాటన్నిటికీ.. కోతలు కోసిఆడబిడ్డలను మోసం చేశారని అన్నారు.

ఈరోజు రాష్ట్రంలోవిపరితంగా మద్యం, బెల్ట్ షాపులు.. పెరిగిపోయి మగవాళ్లు వారి ఆడాళ్ళ తాళిబొట్లు తెంచుకొని తీసుకువెళ్లి మరీ మద్యం తాగుతున్నారంటే రాష్ట్రంలోమద్యం ఏవిధంగా ఏరులై పారుతుందో అర్థం చేసుకోవచ్చన్నారు.

ఈరోజు కూటమి ప్రభుత్వం పై వస్తున్న వ్యతిరేకతతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్నపోరాటాలకు ప్రజలు పెద్ద ఎత్తున మద్దతిస్తున్నారని తెలిపారు.

అందులో భాగంగా తలపెట్టిన పెట్రోల్ డీజిల్ ధరల పెంపు పై నిరసన కార్యక్రమానికి కలెక్టరేట్ వద్దకు వేల మంది ప్రజలు తరలివచ్చి.. మద్దతు తెలియజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసిన నిరసన ప్రభుత్వానికి తెలియాలి.ప్రభుత్వం కళ్లు తెరవాలి.. పెట్రోల్ డీజిల్, గ్యాస్, విద్యుత్,ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నెల్లూరు నగర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ







**నెల్లూరు, మే 18, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

నగరంలోని మూడో డివిజన్, 45వ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలోని 3వ డివిజన్‌లో 24 లక్షలతో సీసీ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, 45వ డివిజన్ జేమ్స్ గార్డెన్‌లో స్థానికుల కోరిక మేరకు 28 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించి ప్రారంభించినట్లు పేర్కొన్నారు. నెల్లూరులో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, రాష్ట్రంలోనే నెల్లూరును రోల్ మోడల్ నగరంగా తీర్చిదిద్దుతామని నారాయణ పేర్కొన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేసి దోమలు లేని నగరంగా నెల్లూరును అభివృద్ధి చేస్తామని, కాలువల ఆధునీకరణ పనులు పూర్తయితే నగరానికి ముంపు ముప్పు తగ్గిపోతుందని తెలిపారు. పేద పిల్లలకు విద్యనే ఆస్తిగా అందించే లక్ష్యంతో కార్యక్రమాలు చేపట్టామని, దాతల సహకారంతో కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను వీఆర్‌సీ తరహాలో ఆధునీకరిస్తున్నామని మంత్రి వెల్లడించారు.

గత ప్రభుత్వం అవకతవకలకు పాల్పడి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని, పరిశ్రమలు రాష్ట్రం విడిచి వెళ్లిపోయే పరిస్థితులు సృష్టించిందని విమర్శించారు. పరిశ్రమల స్థాపనతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యమనే విషయాన్ని గత పాలకులు విస్మరించారని అన్నారు. అయితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ పరిశ్రమల స్థాపనపై ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు.

దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావడంలో ప్రభుత్వం విజయవంతమైందని తెలిపారు.

ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్రమంగా మెరుగుపడుతోందని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మేయర్ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కమిషనర్ నందన్, కార్పొరేషన్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లా పర్యటన షెడ్యూల్ ఇదే.

**నెల్లూరు, మే 17 : జనసముద్రం జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 19వ తేదీన ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ముఖ్యమంత్రి మే 19వ తేదీ ఉదయం 9.00 గంటలకు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామంలోని నివాసం వద్ద హెలిప్యాడ్ నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి, ఉదయం 10.00 గంటలకు కావలి మండలం తుమ్మలపెంట గ్రామ హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతరులు స్వాగతం పలుకుతారు.

అనంతరం ఉదయం 10.15 గంటలకు తుమ్మలపెంట గ్రామంలోని ప్రజా వేదిక సమావేశ ప్రాంగణానికి చేరుకుని, ఉదయం 10.15 గంటల నుండి మధ్యాహ్నం 12.10 గంటల వరకు నిర్వహించే "మత్స్యకారుల సేవలో" కార్యక్రమంలో పాల్గొంటారు.

తదుపరి మధ్యాహ్నం 12.45 గంటలకు తుమ్మలపెంటలో ఏర్పాటు చేసిన ఇంటరాక్షన్ వేదిక వద్ద మత్స్యకారులతోముఖాముఖి సమావేశంలో పాల్గొంటారు.

అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు పార్టీ కేడర్ సమావేశ వేదికకు చేరుకుని, మధ్యాహ్నం 3.00 గంటల వరకు పార్టీ కేడర్ సమావేశంలో పాల్గొంటారు.

అనంతరం మధ్యాహ్నం 3.15 గంటలకు తుమ్మలపెంట హెలిప్యాడ్ నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి, చిత్తూరు జిల్లాకు వెళ్తారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఆరోగ్య కార్యకర్తలకు అందని వేతనాలు అప్పుల కోసం పరుగులు

**నెల్లూరు, మే 18, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఆరోగ్య సిబ్బందికి నెలసరి జీతాలు రాక కుటుంబ పోషణ కోసం అప్పు ఇచ్చే వారిని అడుక్కోవలసిన పరిస్థితి ఏర్పడింది. కదుస్తున్న మే మాసంతో మూడవ నెల సాగుతున్న నేటికీ రాష్ట్ర ప్రభుత్వం జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబ జీవన పరిస్థితులు అగమ్యగోచరంగా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు విధానంలో పనిచేస్తుంది వేలాదిమంది ఉద్యోగులు జీతాల కోసం ఎదురుచూస్తున్నారు. ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశాలకు తిరిగి విధుల్లో చేరిన చేరిన హెల్త్ అసిస్టెంట్ అభ్యర్థులు సుమారు746 మంది ఉద్యోగులతో పాటు కొనసాగుతున్న వారితో కలిపి

వేలాది మంది ఆరోగ్య కార్యకర్తలతో పాటు, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్ తదితర క్యాడర్లలో నెలసరి పనిచేసిన, నెలకు పొందాల్సిన జీతం పొందలేక ఉన్న బంగారాన్ని తా కొట్టు పెట్టుకోవడం, ఏమీ లేని అభాగ్యులు అప్పుల కోసం పరుగులు తీయడం జరుగుతుంది. గత ప్రభుత్వంలో సీఎం ఎఫ్ఎస్ పోర్టర్ క్రింద జీతాలు చెల్లించేవారు. కానీ నేటి ప్రభుత్వం కొన్ని లొసువులు ఉన్నాయని సీఎం ఎఫ్ఎస్ స్థానంలో నిధి పోర్టర్ క్రింద ఉద్యోగుల వివరాలు నమోదు చేసి జీతాలు చెల్లించాలని ఆదేశాలతో జీతాలు అర్ధాంతరంగా ఆగిపోయాయి. గత రెండు నెలలుగా నిధి పోర్టర్ ఓపెన్ కాలేదని తీవ్ర జాప్యం జరిగింది. ప్రత్యామ్నాయంగా

పాత జీతాల చెల్లింపు విధానం అయిన సీఎంఫ్ ఎస్ కింద జీతాలు చెల్లించాలని ఆదేశాలు లేకపోవడంతో మూడు నెలలుగా జీతాలు అందక ఆ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా భాగ్య ఆరోగ్య శాఖలోని అనేక క్యాడర్లలో పనిచేస్తున్న వైద్యం ఉద్యోగులు జీతాల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. మే మాసంలో అయినా బిల్లులో పెట్టి జీతాలు చెల్లించి ఆదుకోకపోతే అనేక ఆర్థిక సమస్యలతో పాటు, ఆ కుటుంబాలు మానసిక సమస్యలకు కూడా గురై చితికిపోయే పరిస్థితిలో వచ్చే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పేదలకు వైద్య సేవలు అందిస్తున్న కాంట్రాక్టు వైద్య ఆరోగ్య సిబ్బందికి జీతాలు పొందే వెసులుబాటు కల్పించాలని ఆరోగ్య సిబ్బంది మొర పెడుతున్నారు.

# ఎండలకు అప్రమత్తంగా ఉండాలి : ప్రజా కాపునాడు సంక్షేమ సంఘం, మహిళా అధ్యక్షురాలు మాదాస్ జమున




**విజయవాడ జనసముద్రం ప్రతినిధి మే 18**

విజయవాడ రూరల్ మండల ప్రజలు ఎండల తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ప్రజా కాపునాడు సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు మాదాస్ జమున: సూచించారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వృద్ధులు, చిన్నపిల్లలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు.

మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా ఉండాలని తెలిపారు. బయటకు వెళ్లే వారు తప్పనిసరిగా తలకు గుడ్డ లేదా టోపీ ధరించడంతో పాటు తగినంత నీరు వెంట తీసుకెళ్లాలని సూచించారు. వృద్ధులు ఎక్కువసేపు ఎండలో తిరగకూడదని, పిల్లలకు తరచూ నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవపదార్థాలు ఇవ్వాలని చెప్పారు. శరీరంలో నీరు తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఎండల కారణంగా తలనొప్పి, అలసట, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప వైద్యులను సంప్రదించాలని మాదాస్ జమున సూచించారు. ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వేసవి కాలాన్ని సురక్షితంగా గడపాలని ఆమె కోరారు.

# శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి ఆలయంలో ధ్వజా రోహణం



**నెల్లూరు, మే 18, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడలో పినాకిని నది తీరాన వెలసియున్న శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల లో భాగంగా చివరి రోజు ధ్వజాఅవరోహణ కార్యక్రమము వైభవంగా నిర్వహించారు.

ముందుగా స్వామి అమ్మవార్లను మండపంలో కొలువు తీర్చి అర్చకులు శాస్త్రక్తంగా పూజలు నిర్వహించారు.

అమ్మవారికి ప్రసాదం కోసం సంతానం లేని మహిళలు భక్తులు పోటీ పడ్డారు.

దీంతో ఆలయ ప్రాంగణంఅంతా భక్తులతో కిట కిట లాడింది. విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ చైర్మన్ అశోక్ రెడ్డి, ఈవో అరవ భూమి శ్రీనివాసుల రెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు

# అందిన ప్రతి ఫిర్యాదును బాధ్యతగా పరిష్కరించాలి

- **ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం ఉండకూడదు**
- **నిర్దేశిత గడువులోపల సమస్యను పరిష్కరించాలి అంతేకాకుండా వివరాలను అర్జీదారులకు తెలియ పరచాలి**
- **జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా.**

**నెల్లూరు, మే 19, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు కలెక్టర్ కార్యాలయంలో తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా,జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ ,తెలుగు గంగ ప్రత్యేక అధికారులు కేశవర్ధన్ రెడ్డి, వంశీకృష్ణ ,ఐటిడిఏ పిఓ శ్రీనివాసరావు ,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగ శేఖర్లు ప్రజల నుండి అధ్యయనం స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ లో వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి తగు పరిష్కారాన్ని నిర్ణీత గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించకూడదని ఆయన అధికారులకు సూచించారు. ఈ పి టి ఎస్ ను త్వరితగతిన అప్లోడ్ చేయాలని అప్లోడ్ చేయని అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో చేగువేరా ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు మంచినీటి వసతి భోజన వసతి మరియు పెద్దమ్మ చికిత్స కేంద్రాన్నీ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేశారు.

# ద్రోహుల పార్టీ ధర్నాలను నమ్మరు..!





- **ప్యాలెస్ లో నిద్రించే అజ్ఞానికి ప్రశ్నించే హక్కు లేదు..!!**
- **ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి ధ్వజం..**

**జనసముద్రంన్యూస్, రెంటచింతల, పల్నాడు జిల్లా, మే 18:**

ఏపీ రాష్ట్ర ప్రజల హృదయాల్లో ద్రోహులుగా శాశ్వత ముద్ర వేసుకున్న వైసీపీ నాయకులు చేసే ధర్నాలను ఏపీ ప్రజలు నమ్మరని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రెంటచింతల మండల పరిధిలోని మంచికల్లు గ్రామంలో పర్యటించిన ఆయన, పెట్రోల్, డిజిల్ ధరలపై వైసీపీ చేస్తున్న ధర్నాపై మీడియాతో మాట్లాడారు. ఇరాన్ లో నెలకొన్న యుద్ధ నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా క్రూడాయిల్ కు తీవ్ర కొరత ఏర్పడి, పెట్రోల్, డిజీల్ ధరలు అమాంత పెరిగిన మాట వాస్తవం అన్నారు. పక్క దేశాల్లో లీటర్ పెట్రోల్, డీజీల్ పై ధర రూ. 50 నుంచి రూ. 60కి పెరిగిన సంగతి మరచి, ప్రజా వంచిత వైసీపీ నిరసన వ్యక్తం చేయడం హాస్యస్పదమని విమర్శించారు. ప్యాలెస్ లో నిద్రించే అజ్ఞాని జగన్ కు దేశంలో నెలకొన్న ఆర్థిక పరిస్థితులు ఏం తెలుసని నిలదీశారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలు ఆర్థిక మాంద్యంలో పడి కొట్టుమిట్టాడుతున్నాయని చెప్పారు. విద్వేషాలు రెచ్చగొట్టి, వివాదాలు సృష్టించటం జగన్మోహన్ రెడ్డి నైజమని విమర్శించారు. కరోనా సమయంలో చీప్ లిక్కర్ బాటిల్ ను రూ.600 లకు అమ్మిన ఘనత మాచర్లలో ధర్నా చేసే ప్రతి వైసీపీ నాయకుడికి దక్కుతుందన్నారు. 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి, సామాన్యుల నడ్డివిరిచిన జగన్ కు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. దేశంలోని కనీవినీ ఎరుగుని రీతిలో ప్రజలపై చెత్త పన్ను విధించిన దుర్మార్గుడు జగన్ అని మండిపడ్డారు. ప్రజల తాగునీటికి ఒక బృహత్తర పథకం జల్ మిషన్ అని, అటువంటి పథకం నిధులను జగన్ అండ్ కో దోచుకున్నారని ఆరోపించారు. ప్రజలు విజ్ఞులు కాబట్టే జగన్ లాంటి అజ్ఞానులను రాష్ట్రం నుంచి తరిమికొట్టారని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో రెండేళ్లల్లోనే 23 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి.., ముఖ్యమంత్రి చంద్రబాబు దేశంలోనే రికార్డు సృష్టించారని, 36 రోజుల్లోనే లక్ష కోట్లు విలువ చేసే డిఫెన్స్ ప్రాజెక్ట్ ను పుట్టపర్తిలో స్థాపించేందుకు అగుడులు వేయడం నభూతో నభవిష్యతి అని కొనియాడారు. ప్రజా సంక్షేమ పథకాలను అటకెక్కించిన ఘనుడు జగన్ రెడ్డి అని, కూటమి ప్రభుత్వంలో అన్నీ వర్గాలు ఆహ్లాదకర వాతావరణంలో పురోగమిస్తున్నాయి హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు 76 సంవత్సరాల వయస్సులో కూడా రాష్ట్ర ప్రగతి కోసం నిరంతరం పాటుపడుతున్నారని, అటువంటి దార్శనికులు ముఖ్యమంత్రిగా ఉండడం ప్రజల అదృష్టమన్నారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు యరపతినేని వెంకటేశ్వరరావు, గోగుల వెంకట్రామిరెడ్డి, పల్లెర్ల శ్రీనివాసరెడ్డి, గోగుల పున్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో బెల్టు షాపులను తక్షణమే తొలగించాలి : సిపిఐ పార్టీ డిమాండ్

- **వారం రోజుల వ్యవధిలో బెల్టు షాపులు తొలగించకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతాం : సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు**
- **రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి...**
- **కంద్రిక స్ఫూర్తి అన్ని గ్రామీణ ప్రాంతాల్లో రావాలి : మహిళా, విద్యార్థి యువజన గిరిజన సంఘాల నాయకులు**





**జనసముద్రంన్యూస్, నరసరావుపేట, పల్నాడు జిల్లా, మే 18:**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం విధానాన్ని , పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని నేటికీ సక్రమంగా అమలు చేయడం లేదని పల్నాడు జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్ కు నాయకులు వింత పత్రం అందజేశారు. **ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, మాట్లాడుతూ..**


సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా పల్నాడు జిల్లాలో ఉన్నటువంటి గ్రామీణ ప్రాంతాల్లో వారం రోజుల వ్యవధిలో బెల్టు షాపులు తీయకపోతే ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని తెలిపారు. నరసరావుపేట మహిళా సమాఖ్య కార్యదర్శి యస్. దేవి, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్, అఖిల భారత యువజన సమాఖ్య అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పల్లె, పట్టణం అనే తేడా లేకుండా మద్యం ఏరులై పారుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో యథేచ్ఛగా వెలుస్తున్న బెల్ట్ షాపుల వలన పేద మధ్యతరగతి కుటుంబాలజీవితాలు చిన్న బిన్నం అవుతున్నాయని, గిరిజన తండాల్లో బెల్టు షాపులు ఎక్కువగా ఉన్నాయని బొల్లాపల్లి, వెల్దుర్తి ఈపూరు లాంటి మండలాల్లోనే కాకుండా మరికొన్ని గిరిజన గ్రామాల్లోయదేచ్చగా బెల్టు షాపులు నడుస్తున్నాయనీ తక్షణమే అధికారులు తొలగించాలన్నారు.

బొల్లాపల్లి మండలం కంద్రిక గ్రామంలో అక్రమంగా మద్యం సరఫరా చేస్తున్న ఆటోను స్థానిక మహిళలు, గ్రామస్తులు ప్రాణాలకు తెగించి అడ్డుకొని, నిరసన తెలపడమే కాకుండా, ఆటోలోని మద్యం సీసాలను రోడ్డుపై పడవేసి ధ్వంసం చేయడం ద్వారా తమ నిరసన సెగను ప్రభుత్వానికి చూపించారు. కంద్రిక మహిళల పోరాట స్ఫూర్తికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని, ఇలాంటి తెగువా అన్ని గ్రామీణ ప్రాంతాల్లో రావాలని పిలువు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు రంగయ్య, అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) పల్నాడు జిల్లా అధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరరావు, దుగ్గి బ్రహ్మయ్య, సూరి,కోయ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల లోని 13, 22వ వార్డు లలో జరిగిన పారిశుద్ధ్య పనులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 18 ;**







మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు.. సోమవారం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 13, 22వ వార్డుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మున్సిపల్ కమిషనర్ వేణు బాబు, మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటేశ్వర్లు (చిన్నబ్బాయి), ఉప్పుతోళ్ల వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో డ్రైనేజీ పనులు, వ్యర్థాల క్లీనింగ్, తాగునీటి సమస్యలను దగ్గరుండి మున్సిపల్ సిబ్బందితో చేయించడం జరిగింది.

# పెట్రోల్ డీజిల్ ధరలను నిరసిస్తూ వైయస్సార్సీపి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరులో బారీ నిరసన ర్యాలీ

- **ప్రజా నిరసనలతో కిక్కిరిసిన తాహాసిల్దార్ కార్యాలయ ప్రాంగణం.**
- **వైయస్సార్సీపి జెండాలు, ఫ్లకార్డులు , బ్యానర్లు పట్టుకుని నిరసన తెలియజేసిన ఎమ్మిగనూరు వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎర్రకోట రాజీవరెడ్డి, కార్యకర్తలు, ప్రజలు...**
- **పెట్రోల్, డీజల్ ధరలు తగ్గించాలంటూ ఎమ్మిగనూరు లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**




**ఎమ్మిగనూరు, మే 18, జనసముద్రం న్యూస్ ప్రతినిధి**

ఈ సందర్బంగా ఎమ్మిగనూరు తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రజలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు.

అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎర్రకోట రాజీవరెడ్డి,& ఎర్రకోట జగన్మోహన్ రెడ్డిలు తాహాసిల్దార్ కార్యాలయం చేరుకుని అక్కడ తహసిల్దార్ శ్రీనివాసులకు మెమోరాండం అందజేశారు.

పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే.. వ్యాట్ ను తగ్గించి.. పెట్రోల్ డీజిల్ ధరలు. సామాన్య ప్రజలకు భారం కాకుండా చూడాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకపక్క ఇంధన పొదుపు అంటూనే.. పెట్రోల్ డీజిల్ ధరలను అమాంతంగా పెంచేసి,సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని నియోజకవర్గం ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి విమర్శించారు.

పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలతో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు.

ఈ క్రమంలో సామాన్యుడు బ్రతికే పరిస్థితి లేకుండా పోయిందన్నారు.తక్షణమే చంద్రబాబు నాయుడు పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలపై,వ్యాట్ ను.. తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం సామాన్యులకు చుక్కలు చూపిస్తుంది.

ధరలు నియంత్రణలోకి తీసుకొస్తాం అంటూనే. మొదట విద్యుత్ చార్జీలను ప్రభుత్వం..అమాంతంగా పెంచేసిందని మండిపడ్డారు.

చంద్రబాబు నాయుడు, లోకేష్ ప్రభుత్వంలోకి రాకముందుపెట్రోల్ డీజిల్ ధరలను తగ్గిస్తామని చెప్పి.. ఈరోజు తగ్గించకపోగా.. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈరోజు పెట్రోల్ డీజిల్ ధరలను ఆంధ్రప్రదేశ్ లో అమాంతంగా పెంచారు అని ఎర్రకోట రాజీవరెడ్డి ధ్వజమెత్తారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రస్తుత పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ లో పెట్రోల్ 113 రూపాయలకు పైగా,డిజల్ 103 రూపాయలకు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఈ పెట్రోల్ డీజిల్ ధరలు అమాంతంగా పెరిగిపోవడంతో నిత్యవసర వస్తువులు, గ్యాస్, ధరలు కూడా పెరిగిపోయి వాహనదారులు. చిరు వ్యాపారులుకు బ్రతుకే భారమైపోయిందన్నారు.

ఈరోజు ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్, విషయంలో కృత్రిమ కొరతను సృష్టిస్తూ వాటిని ప్రజలుఅధిక ధరలకు కొనుగోలు చేసే విధంగా ఒత్తిడి తీసుకురావడం దుర్మార్గం అన్నారు. ప్రభుత్వం సామాన్యులనుఎలా మోసం చేస్తుందో ప్రజలందరూ అర్థం చేసుకుంటున్నారని అన్నారు.చంద్రబాబు నాయుడు తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, పెన్షన్లు అందిస్తానని చెప్పి ఈరోజు వాటన్నిటిని తుంగలో తొక్కారు అని అన్నారు.

కూటమి ప్రభుత్వం పై వస్తున్న వ్యతిరేకతతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటాలకు ప్రజలు పెద్ద ఎత్తున మద్దతిస్తున్నారని తెలిపారు.

అందులో భాగంగా తలపెట్టిన పెట్రోల్ డీజిల్ ధరల పెంపు పై నిరసన కార్యక్రమానికి తహసిల్దార్ కార్యాలయానికి వందల మంది ప్రజలు తరలివచ్చి.. మద్దతు తెలియజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసిన నిరసన ప్రభుత్వానికి తెలియాలి.ప్రభుత్వం కళ్లు తెరవాలి.. పెట్రోల్ డీజిల్, గ్యాస్, విద్యుత్,ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనీ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హిందూ మత కట్టడాలపై అన్యమత ప్రచార పోస్టర్లు వెంటనే తొలగించాలి.

- బాధ్యులపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలి...
- బిజెపి ధార్మిక సెల్ జిల్లా కో- కన్వీనర్ వాడపల్లి లక్ష్మణాచార్యులు..

**కుక్కునూరు ది 18 మే 2026**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**





కలియుగ దైవం ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే దారిలో కామవరపుకోట సమీపంలో భక్తులకు దిక్సూచి పై క్రైస్తవ పోస్టర్లు అంటించి అన్యమత ప్రచారం చేయటం జరుగుతుంది. దీనివలన అక్కడ స్తూపం ఏర్పాటుచేసిన ఫలితం లేకుండా పోయింది. ఆ దిక్సుచి పై ఎటువంటి అక్షరాలు కనిపించకుండా అన్యమత ప్రచార పోస్టర్లతో నింపివేయటం అత్యంత ఖండనీయమైన చర్య, భక్తుల ఆధ్యాత్మిక భావాలను దెబ్బతీసే విధంగా జరిగినది, ఈ చర్య వెనుక ఉన్న వారిపై తక్షణమే విచారణ జరిపే కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ ధార్మిక సెల్ తరఫున డిమాండ్ చేస్తున్నాము. ద్వారకాతిరుమల వంటి పవిత్ర క్షేత్రానికి వచ్చే భక్తులకు మార్గదర్శకంగా ఉండాల్సిన దిక్సూచిని లక్ష్యంగా చేసుకొని అన్యమత ప్రచారం చేయటం దేవస్థాన పవిత్రతను అవమానించే చర్య ఇటువంటి చర్యలు సమాజంలో మతసామరస్యాన్ని దెబ్బతీసే ప్రమాదం కలిగిస్తాయి.

అదేవిధంగా జిల్లాలో గల దేవాలయాలలో దేవాలయ సమీప ప్రాంతాలలో ఇటువంటి చర్యలకు అన్యమతస్తులు పాల్పడకుండా తగు చర్యలు తీసుకోవాలని బిజెపి ధార్మిక సెల్ జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మీనాచార్యులు గారు సూచించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హిందూ దేవాలయాల గౌరవం పవిత్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరి బాధ్యత దేవస్థాన పరిసరాల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా జరిగే చర్యలను బిజెపి ధార్మిక సెల్ తీవ్రంగా ఖండిస్తుందని తెలియజేశారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలి : పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

## ప్రజాపక్షాన పోరాటం.. ధరల పెంపు పై సమరభేరి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, మే 18 ;**
రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను విచ్చలవిడిగా పెంచుతూ సామాన్య ప్రజలపై ప్రభుత్వం మోయలేని భారం మోపుతున్న తీరును నిరసిస్తూ, సోమవారం మాచర్ల పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఎన్నికల సమయంలో పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, నేడు ప్రజలపై మరింత భారం మోపడం బాధాకరం. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఈ సమయంలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపు మరింత భారంగా మారింది.

ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా వెంటనే పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని కోరుతూ మాచర్ల పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే), వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం మే 23న తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాను జయప్రదం చేయాలి.

-ప్రభుత్వం అదనంగా పెంచిన లక్ష రూపాయలు నిర్వాసితులకు వెంటనే చెల్లించాలి.
- 41.15 కాంటూరు పరిధిలో తొలి దశలో తరలించిన గ్రామాలకు 25 రకాల మౌలిక వసతులు కల్పించాలి.
- మిగులు భూములకు పూర్తి పరిహారం చెల్లించిన తర్వాతే గ్రామాల తరలింపు చేపట్టాలి.
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్రంశెట్టి నాగేంద్రరావు.

**కుక్కునూరు ది 18 మే 2026**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**



కుకునూరు, మే 18: పోలవరం నిర్వాసితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23వ తేదీన కుకునూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను నిర్వాసితులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్రంశెట్టి నాగేంద్రరావు పిలుపునిచ్చారు.
సోమవారం నాడు కుకునూరులోని స్థానిక సుందరయ్య భవనంలో ప్రజాసంఘాల కార్యాలయంలో శ్యామల లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులందరికీ పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. నిర్వాసితులు సొంతంగా ఇల్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి, స్థలానికి అదనంగా లక్ష రూపాయలు పెంచిన నేపథ్యంలో, ప్రభుత్వం నిర్మించిన ఇళ్లకు వెళ్లేవారికి అలాగే ఇల్లు, స్థలం వద్దనుకునే వారికి కూడా అదే విధంగా అదనపు లక్ష రూపాయల పరిహారం వర్తింపజేయాలని కోరారు. నాన్ రెసిడెన్షియల్ బాధితులకు, పెళ్లైన ఆడ పిల్లలకు కూడా పరిహారం చెల్లించాలని అన్నారు. కూనవరం మండలంలో 2022 కట్ ఆఫ్ తేదీ అమలు చేస్తుండగా, కుకునూరు మండలంలో మాత్రం 2016 కట్ ఆఫ్ తేదీ అమలు చేయడం అన్యాయమన్నారు. ఒకే రాష్ట్రంలో, ఒకే ప్రాజెక్టు వల్ల నష్టపోతున్న నిర్వాసితుల మధ్య ఇంత వ్యత్యాసం ఎందుకని ప్రశ్నించారు. కూనవరం తరహాలో కుకునూరు మండలంలో కూడా 2022 కట్ ఆఫ్ తేదీ అమలు చేసి, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ప్రత్యేక పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఎకరాకు రూ.1.15 లక్షలు మాత్రమే ఇచ్చిన భూములకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చిన విధంగా అదనంగా రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని, అలాగే నిర్వాసితుల వ్యక్తిగత ప్యాకేజ్ రూ.10 లక్షల హామీని ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం 45 కాంటూరు వరకు భూములు తీసుకుంటామని ప్రకటించిన నేపథ్యంలో, 45 కాంటూరులో ఉన్న అన్ని గ్రామాలకు తక్షణమే పరిహారం చెల్లించాలని అన్నారు. అదేవిధంగా మిగులు భూములకు, సాగులో ఉన్న గిరిజన పోడు భూములకు కూడా పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 41.15 కాంటూరు పరిధిలో తొలి దశలో తరలించిన గ్రామాలకు 25 రకాల మౌలిక వసతులు కల్పించాలని, మిగులు భూములకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించిన తరువాతే గ్రామాల తరలింపు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకపోతే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్, నాయకులు, షేక్ వలిపాషా,పులదాసు రమేష్, పోచారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలి అని ఆర్సిపి ర్యాలీ

**జనసముద్రం న్యూస్ అమడగురు ,18/05/2026**




పెంచిన పెట్రోల్ ,డీజిల్ గ్యాస్ , ధరలను తగ్గించాలని కోరుతూ సోమవారం రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ (ఆర్ సి పి) ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్ నుంచి ఆటోకు విన్నతంగా తాడు లాగుతూ పెంచిన పెట్రోల్ ,డీజిల్ కు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక బస్టాండ్ ప్రాంతంలో రాస్తారకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ సి పి పుట్టపర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మున్నా మాట్లాడుతూ పెట్రోల్ ,డీజిల్ పైన లీటర్ పై మూడు రూపాయలు మోపి పేద మధ్యతరగతి, సామాన్యులపై భారం మోపడం సిగ్గుచేటు అన్నారు. ఇరాన్, ఇరాక్, ఇజ్రాయిల్ అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం చూపిస్తూ యుద్ధం సాకుగా చూపిస్తూ ఆయిల్ సంక్షోబం ఉందని ధరల పెంచడం సమంజసం కాదన్నారు. పెట్రోల్ డీజిల్ దరలు ఒక్కసారిగా పెరగడంతో నిత్యాస సరుకులు దరల పెరిగి సామాన్య ప్రజలు జీవనో పదానికి , బ్రతకటానికి చాలా ఇబ్బందులు పడుతుంటే కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ధరల పెంచడం మరోసారి ప్రజలను మోసం చేయడం తప్ప ప్రజల సంక్షేమం కోసం పాటుపడలేదని ఆయన మండిపడ్డారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ , గ్యాస్ ధరలు పెంచబోమని గొప్పలు చెప్పిన తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు ఇప్పుడు ఏం చేస్తున్నారని కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెలిగారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించి సామాన్య మధ్య తరగతి , ప్రజలపై బారాలు తగ్గించాలన్నారు. అలాగే గ్యాస్ ఆమాంతరం పెరగడంతో చిన్నచిన్న , తోపుడు బండి, చిన్నచిన్న హోటల్లో గ్యాస్ ధరలు పెరగడంతో దిక్కుతోచుక హోటల్లో మూసే పరిస్థితి నెల కొందాని ఆయన అగ్రహారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక బస్టాండ్ ప్రాంతంలో ఒక గంటపాటు రాస్త రకో నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ నుంచి పురువీదుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి పి పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జి మున్నా, ఆర్ సి పి మండల కన్వీనర్ శ్రీనివాసులు, ఒడిసి మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ సందీప్ కుమార్, ఆర్ సి పి నాయకులు వెంకటేష్, నరసింహులు, కుళ్లాయప్ప, వెంకటేష్, వేమ నారాయణ, సత్యప్ప, నాగరాజు, వివిధ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు.

# బెల్ట్ షాపుల జోరు

**జనసముద్రం న్యూస్ పామర్రు నియోజవర్గం ప్రతినిధి. మే.18**

**ముడుపుల మత్తులో ఎక్సైజ్ శాఖ**




పెదపారుపూడి మండలం లో (అక్రమ మద్యం విక్రయాలు) హవా విచ్చలవిడిగా కొనసాగుతోంది.
నిబంధనలను తుంగలో తొక్కి వీధి వీధినా, బడ్డీ కొట్లలో, ఇళ్లల్లో రహస్యంగా ఈ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.
సమయంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ వైన్ షాపులు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే తెరిచి ఉంటాయి. కానీ, బెల్ట్ షాపుల్లో మాత్రం ఉదయం 5 గంటల నుంచే అర్ధరాత్రి దాటే వరకు మద్యం యథేచ్ఛగా దొరుకుతుంది.

బెల్ట్ షాప్ ల పై ప్రత్యేక కథనం రేపటి మీ జనసముద్రం.

# ఉపాధి కూలీలకు శీతల పానీయాలు అందించిన ఒంటిమిట్ట చెరువు చైర్మన్ పాటూరు గంగిరెడ్డి





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 18:**
ఒంటిమిట్ట గ్రామపంచాయతీ ఒంటిమిట్ట చెరువు కింద జల హారతి జలధారకాలువ పనులు చేస్తున్న దాదాపుగా 100మంది ఉపాధి హామీ కూలీలకు వేసవి తాకిడి లేకుండా ఉండే దానికి సోమవారం ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ చైర్మన్ పాటూరు గంగిరెడ్డి శీతల పానీయాలు అందించడంజరిగింది. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు అధిక ఉష్ణోగ్రత ఉన్నందువలన కూలీలకుకొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది

# స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి: సబ్ కలెక్టర్ భావన

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 18:**



ఒంటిమిట్టలో స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని రాజంపేట సబ్ కలెక్టర్ భావన అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న కిచెన్ షెడ్ను పరిశీలించిన ఆమె గోడలకు టైల్స్, ఫ్లోరింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు.
అలాగే నీటి వసతులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎంఈఓ వీరశేఖర్, డా. వి.బ్రాహ్మయ్య, హెచ్ఎం రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యం తో మృతి చెందిన కోటేశ్వరరావు కుటుంబానికి 10,000/- ఆర్థిక సహాయం



**జనసముద్రంన్యూస్, కారంపూడి, మే 18 ;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో పూజల కోటేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందడంతో మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి టిడిపి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. టిడిపి కార్యకర్త అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని టిడిపి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు చప్పిడి రాము, టౌన్ టిడిపి అధ్యక్షులు బొమ్మన శేషగిరి, టిడిపి సీనియర్ నాయకులు మునుగోటి సత్యం, కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, పల్లె రవి తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునకొండ ఆఫీసులో అంతర్జాతీయ మ్యూజియం డే వేడుకలు.

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మే 18**



విజయపురి సౌత్ లోని మ్యూజియం ఆఫీసులో అంతర్జాతీయమ్యూజియం డే వేడుకలను నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డ్యాం సి ఆర్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ జయచంద్ర నాయుడు, డా.శివకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, మిర్యాలగూడ రావడం జరిగింది.
ఈ సందర్భంగా నాగార్జునకొండ మ్యూజియం ను రాబోవు రోజుల్లో ఇంకా అభివృద్ధి చేస్తామని భారత పురావస్తు శాఖ, అమరావతి సర్కిల్ సూపరింటెండెంట్ ఆర్కియాలజిస్ట్ దేవేంద్రనాద్ బోయి తెలిపారు.
ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన క్యురేటర్ కమల్ హాసన్, మ్యూజియం డే విశిష్టతను, మ్యూజియంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు.
అనంతరం డ్రాయింగ్, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతులమీదుగా బహుమతి ప్రధానం జరిగింది.
ఈ కార్యక్రమములో డీఈ సాంబశివకుమార్, సీనియర్ సిఏ ధాకా రెడ్డి, ఎస్ఎస్ఏ ధనలక్ష్మి, హెచ్ఏ వెంకట నరేష్, సీఏ మల్లికార్జున, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# మట్టి ఖర్చులు నిమిత్తం 5,000/- ఆర్థిక సహాయం అందజేసిన చల్లా రాజారత్నం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 18;**



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం 8వ వార్డు రూఫ్ లైన్ కాలనీ లో నివాసముంటున్న గెల్లెపోగు మార్క్ సతీమణి గెల్లెపొగు రజని అనారోగ్యం తో మృతి చెందారన్న విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా రాజారత్నం వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించటం జరిగింది. మట్టి ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి & వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వటం జరిగింది.
ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మూరబోయిన శ్రీహరి, బత్తుల దుర్గ , వేముల సాయి, గెల్లిపోగు దానియేలు, ఆలేటి నాగరాజు యాకోబు, దాసు , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

మంగళవారం ,మే,19,2026

# తల సేమియా వ్యాధి బాధిత బాలుడికి 22 లక్షల రూపాయల ఆర్థిక సహాయం

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మే18,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, బయ్యనగూడెం గ్రామంలో తల సేమియా వ్యాధి బాధిత బాలుడికి 22 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్న గ్రామ పెద్దలు, పశ్చిమగోదావరి జిల్లా తలసేమియా వ్యాధి బాధిత బాలుడికి 22 లక్షల రూపాయల విరాళాన్ని గ్రామస్తులు సేకరించి సోమవారం అందజేశారు. బయ్యన్నగూడెం గ్రామానికి చెందిన సింగంశెట్టి మణికంఠ అనే బాలుడికి తల సేమియా వ్యాధి సోకడంతో ఈనెల 10వ తేదీ సాక్షిలో సాయం కోసం ఎదురుచూపులు అనే శీర్షిక ప్రచురితం అయ్యింది. అదేవిధంగా గ్రామ యువత సోషల్ మీడియా ద్వారా బాలుడి కుటుంబ ఆర్థిక దీనస్థితి గురించి విస్తృత ప్రచారం చేశారు. బాలుడు చికిత్స మొత్తానికి 22 లక్షల రూపాయలు అవసరం కాగా పార్టీలకు అతీతంగా బాలుడి వైద్య చికిత్సకు 17 లక్షల రూపాయలను సేకరించారు, గ్రామస్తులు అంతా ఏకమై వివిధ ప్రాంతాలలోని తమ బంధువుల నుంచి మిత్రుల నుంచి విరాళాలు సేకరించగా మిగిలిన 5 లక్షల రూపాయలను సోషల్ వర్కర్ నాటకశాల వెంకటరాజు అందించగా మొత్తం సొమ్మును గ్రామ పెద్దల సమక్షంలో బాలుడి కుటుంబానికి అందించి మానవత్వం చాటారు.






## మెగా డిఎస్సీ విజేతగా డాక్టర్ షహనాజ్

**విజయవాడ , జనసముద్రం ప్రతినిధి సురేష్ మే 17**

ఆంధ్రప్రదేశ్ మెగా డిఎస్సి లో వ్యాయమ ఉపాధ్యాయులు గా ఎంపికైన వారికీ ఒంగోలు లో ఎస్.బి సక్సెస్ ఫౌండర్ వంశీ ఆధ్వర్యం లో సన్మాన కార్యక్రమం బచ్చల కల్యాణ మండపంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా 2025సంవత్సరంలో మెగా డీఎస్సీ లో జిల్లా పరిషత్ చిన్నదొడ్డిగళ్ళు పి.డి, నక్కపల్లి మండలం, అనకాపల్లి జిల్లా పరిషత్ స్కూల్ లో ఉద్యోగం సాధించిన డాక్టర్ షహనాజ్ నూ రాష్ట్ర శాప్ డైరెక్టర్ పేరం రవీంద్రనాధ్, ఇంటర్నేషనల్ ఫిసికల్ ఎడ్యుకేషన్ మెంబెర్ చిన్నప్పరెడ్డి,రిటైర్డ్ ఫిసికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఒలింపిక్ సభ్యులు కుర్రా భాస్కర్ రావు,రాష్ట్ర ఫీజికల్ ఎడ్యుకేషన్ ఇన్స్పెక్టర్ ఎస్.కె. భాష వీళ్లందరి ఆధ్వర్యం లో ఆమెను సన్మానించడం జరిగింది. అక్కడ విచ్చేసిన పెద్దలు ఆమె తన సర్వీస్ లో ఇంకా మంచి పేరు తెచ్చుకోవాలనిఇలాంటి వ్యాయమ ఉపాధ్యాయురాలు ఉన్న పాఠశాల పిల్లలు ఎంతో అదృష్ట వంతులు అని చెప్పి అభినందించారు. ఈ కార్యక్రమం లో షహనాజ్ మాట్లాడుతూ మనకి అన్నం పెడ్తున్న పిల్లలకి ఎప్పుడు న్యాయం చేయాలనీ ఆటల పట్ల తల్లిదండ్రులకు అవగాహన కలిపించి ఆ పిల్లలకి రాష్ట్ర స్థాయి, అంతర్జాతీయ స్థాయి వరకు పిల్లల్ని తీసుకు వెళ్తు స్పోర్ట్స్ కొట లో ఉద్యోగాలు వచ్చేలా చేయాలి అని చెప్పారు.

ప్రధానఉపాధ్యాయులు బాలాజీ, పాఠశాల సిబ్బంది ఆమెను అభినందించారు.

## వ్యాయామ విద్యలో విజయవాడ వాసి దారం నవీన్ కుమార్ కు డాక్టరేట్

- ఏప్రిల్ 30న వ్యాయామ విద్యలో పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేసిన అన్నామలై వర్సిటీ
- నవీన్ కు పలువురు అభినందనలు

**విజయవాడ జనసముద్రం ప్రతినిధి సురేష్**

అన్నామలై యూనివర్సిటీలో నెట్ బాల్ సీనియర్ క్రీడాకారుడు, కోచ్ దారం నవీన్ కుమార్ పీహెచ్‌డీ పట్టా పొందారు. వ్యాయామ విద్య విభాగంలో పరిశోధన పూర్తి చేసి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) పట్టాను అందుకున్నారు. "ఎఫెక్ట్స్ ఆఫ్ స్పెసిఫిక్ స్ట్రెంగ్త్ ట్రైనింగ్ అండ్ స్విస్ బాల్ ఎక్సర్సైసెస్ ఆన్ సెలెక్టెడ్ మోటార్ ఫిట్నెస్ అండ్ ఫిజిలోజికల్ వారిబుల్స్ అమోంగ్ కాలేజ్ మెన్ నెట్బాల్ ప్లేయర్స్" అనే అంశంపై నవీన్ కుమార్ చేసిన పరిశోధన గ్రంథాన్ని విశ్వవిద్యాలయం ఆమోదించింది. ఈ పరిశోధనకు సంబంధించి విశ్వవిద్యాలయం డైరెక్టరేట్ ఆఫ్ అకాడెమిక్ రీసెర్చ్ అధికారిక మెమో జారీ చేసింది. ఈ మేరకు 2026 ఏప్రిల్ 30 నుంచి వ్యాయామ విద్యలో పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేసినట్లు ప్రకటించారు. పరిశోధనకు అనుమతి లభించడంతో థీసిస్ ప్రచురణకు కూడా అవకాశం కల్పించారు.



ఈ సందర్భంగా నవీన్ కుమార్ కు కుటుంబ సభ్యులు, మిత్రులు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తనకు సహకారం అందించిన గైడ్ డా.ఎస్.ఉమానాథ్, కో గైడ్ డా.పీ.పీ.ఎస్.పాల్ కుమార్, ఎస్.ఆర్.ఆర్ అండ్ సి.వీ.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భాగ్యలక్ష్మి, రిటైర్డ్ ఫీజికల్ డైరెక్టర్ డా.ఎమ్. కోటేశ్వరరావు,డా.డి.యుగంధర్, మిత్రులకు, కుటుంబ సభ్యులకు నవీన్ కుమార్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే18**

పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు చింతలపూడి నియోజకవర్గ ఇంచార్జ్ కంభం విజయ రాజు ఆధ్వర్యంలో పెంచిన డీజిల్ , పెట్రోల్ ధరలు వెంటనే తగ్గించాలి అని కార్యక్రమం నిర్వహించడం జరిగింది

ఈ సందర్భంగా చింతలపూడి ఇంచార్జ్ కంభం విజయ రాజు గారు మాట్లాడుతూ ఎన్నికల ముందు పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం ప్రజలను నిలువునా వంచించింది

దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక ధరలకు ఇంధనాన్ని విక్రయిస్తూ సామాన్య, మధ్యతరగతి ప్రజల నడుము విరిచారు

ఈ ధరల పెంపు వల్ల రవాణా రంగం సంక్షోభంలో పడటమే కాకుండా, పెట్టుబడి ఖర్చులు పెరిగి రైతాంగం తీవ్రంగా నష్టపోతోంది అని అన్నారు

అనంతరం స్థానిక తహసీల్దారు కార్యాలయం కి వెళ్లి ఎంఆర్ఓ వినతి పత్రం సమర్పించారు

ఈ కార్యక్రమం లో వైసీపీ మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాధం , నాలుగు మండలాల వైసీపీ అధ్యక్షులు , రాష్ట్ర , జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు పాల్గొన్నారు






## శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 18 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి సోమవారం విజయవాడ వాస్తవ్యులు శాయన శ్రీ సత్యనారాయణ దంపతులు రూ.1,00,116/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో చెక్కు ద్వారా జమ చేశారు. దేవస్థానం ఈవో వేంద్ర త్రినాధరావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

## మదనపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయం పక్కనే ఇరు వర్గాల ఘర్షణ

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, మే 18:-**




అన్నమయ్య జిల్లా మదనపల్లె కుమారపురం వద్ద సోమవారం గుడివివాదం తలెత్తి ఇరు వర్గాలు బీకరంగా కొట్టుకున్నారు.

గుడి అడ్డంగా ఉందని ఒకవర్గం, ఇక్కడ గుడి ఎన్నో ఏళ్లుగా ఉందని మరో వర్గం ఒకరిపై మరొకరు విచక్షణ రహితంగా కొట్టుకోవడంతో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఘర్షణ సమాచారం అందుకున్న 1వ పట్టణ పోలీసులు వెంటనే ఘటన స్థలం వద్దకు చేరుకొని ఇరువర్గాలకు సర్దిచెప్పి, గాయపడ్డవారిని జిల్లా అస్పత్రికి తరలించారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు: - అదనపు ఎస్పీ శ్రీ ఎం.వెంకటాద్రి





**జనసముద్రం న్యూస్, మదనపల్లె మే 18:**

అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ ఎం. వెంకటాద్రి గారు ప్రజల నుండి నేరుగా అర్జీలు స్వీకరించి, సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు.

ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ అలసత్వం వహించరాదని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణమే న్యాయం చేసి ఆ నివేదికలను జిల్లా కార్యాలయానికి పంపాలని అదనపు ఎస్పీ గారు ఆదేశించారు.

వృద్ధులు, వికలాంగులు మరియు మహిళల ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి సత్వరమే పరిష్కరించాలని స్పష్టం చేశారు.

జిల్లా కేంద్రానికి రాలేని ప్రజలు తమ పరిధిలోని స్థానిక పోలీస్ స్టేషన్లు, సర్కిల్ లేదా సబ్ డివిజన్ కార్యాలయాల్లో కూడా ఫిర్యాదు చేయవచ్చు. వాటిని సైతం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' అర్జీలుగానే పరిగణించి సకాలంలో పూర్తి న్యాయం చేస్తామని తెలిపారు.

జిల్లా పోలీస్ కార్యాలయానికి ఇద్దరు దివ్యాంగులు రాగా అదనపు ఎస్పీ గారు వారి వద్దకే వెళ్లి పిర్యాదులు స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించారు. వారి ఫిర్యాదులను చట్ట పరిధిలో పరిష్కరించాలని పీలేరు సిఐ గారిని, ములకలచెరువు సిఐ గారిని ఆదేశించారు.

# నేడు ముఖ్యమంత్రి జిల్లాకు రాక

- మత్స్యకార సేవలో పథకం ప్రారంభించనున్న సీఎం
- జిల్లాలో 11,644మంది మత్స్యకారులకు రూ.23 కోట్లు లబ్ధి

**నెల్లూరు, మే 18 : జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం జిల్లాలోని కావలి రూరల్ మండలం తుమ్మలపెంటలో పర్యటించనున్నారు. సముద్రంలో చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారుల జీవనోపాధికి భరోసా కల్పించేందుకు మత్స్యకారుల సేవలో పథకాన్ని తుమ్మలపెంట నుంచి లాంఛనంగా ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. ఈ పథకం ద్వారా ఏటా సముద్ర వేట నిషేధ సమయంలో అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి ప్రభుత్వం రూ. 20,000 ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది.

గతంలో రూ.10వేలు ఇస్తున్న ఈ ఆర్థికసాయాన్ని రెట్టింపు చేసి రూ.20వేలు చొప్పున ఒక్కొక్క కుటుంబానికి సీఎం అందించనున్నారు. చేపల పునరుత్పత్తి కోసం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు (దాదాపు 61 రోజుల పాటు) విధించే సముద్ర వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులను నివారించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం.

ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1,30,796మంది మత్స్యకారులకు ఒక్కొక్కరికి రూ.20వేలు చొప్పున మొత్తం రూ.261 కోట్ల నగదును సీఎం మత్స్యకారుల ఖాతాలకు జమచేయనున్నారు. జిల్లాలో 11,644మంది లబ్ధిదారులకు రూ.28 కోట్ల మేర లబ్ధి చేకూరనుంది.

## నేడు ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, వెల్దుర్తి, మే 18;**

నేడు అనగా 19.5.2026 అనగా మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు వరకు మరియు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని మాచర్ల శాసన సభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.



## సీఎం పర్యటనకు సర్వం సిద్ధం
## ముందస్తు భద్రతా సమన్వయం నిర్వహించిన కలెక్టర్, ఎస్పీ



**నెల్లూరు, మే 18 : జనసముద్రం జిల్లా ప్రతినిధి**

ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు తుమ్మలపెంట పర్యటనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంగళవారం తుమ్మలపెంటలో మత్స్యకారసేవలో కార్యక్రమంలో సీఎం పాల్గొని మత్స్యకారుల ఖాతాలకు ఆర్థికసాయం జమచేయనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ డాక్టర్ అజితా వెజేండ్ల ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేసింది. సోమవారం ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డితో కలిసి కలెక్టర్, ఎస్పీ తుది ఏర్పాట్లు పరిశీలన చేశారు. ముందస్తు భద్రతా సమన్వయం నిర్వహించి అన్ని ఏర్పాట్లు క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. హెలీప్యాడ్, బహిరంగసభ, సీఎం ముచ్చటించనున్న మత్స్యకార కుటుంబం, సీఎం పాల్గొనే పార్టీక్యాడర్ మీటింగ్ ప్రదేశాలను అధికారులతో కలిసి కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## .తల సేమియా వ్యాధి బాధిత బాలునికి ఐదు లక్షల రూపాయలు విరాళం అందజేస్తున్న వెంకటరాజు





### పరిమళించిన మానవత్వం

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మే 18,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెం గ్రామంలో తల సేమియా వ్యాధి బాధిత బాలునికి ఐదు లక్షల రూపాయలు విరాళం అందజేస్తున్న వెంకటరాజు, తల సేమియా వ్యాధి బాధిత బాలుడికి ఐదు లక్షల రూపాయల విరాళాన్ని సోషల్ వర్కర్ నాటక సాల వెంకటరాజు సోమవారం అందజేశారు. ఈనెల 10వ తేదీ సాక్షి పత్రికలో సాయం కోసం ఎదురుచూపులు అనే శీర్షికకు ప్రజల వద్ద నుంచి విశేష స్పందన లభించింది. సింగంశెట్టి నాగమణికంఠ అనే బాలుడికి 8 నెలల వయసు నుంచే సోకిన వ్యాధి గురించి గ్రామానికి చెందిన అన్ని పార్టీలకు చెందిన యువకులు సమిష్టిగా ప్రచారం చేశారు. తన వంతు సహాయంగా వెంకటరాజు అయిదు లక్షల రూపాయలను బాలుడికి అందజేశారు. ఈ సందర్భంగా బాలుడు తల్లిదండ్రులు గ్రామ పెద్దలు వెంకటరాజును అభినందించారు.

## భారత ఆర్చరీ క్రీడాకారిణి కుమారి జ్యోతి సురేఖ వెన్నంకి హృదయపూర్వక అభినందనలు తెలిపిన :- స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మే18,**





2026 ఏషియన్ గేమ్స్ లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించేందుకు వరుసగా నాలుగోసారి ఎంపిక కావడం ఎంతో గర్వకారణం. 2014, 2018, 2022 ఏషియన్ గేమ్స్ లో అద్భుత ప్రదర్శనతో 3 స్వర్ణాలు, 1 రజతం, 1 కాంస్య పతకాన్ని సాధించి భారత కీర్తిని ప్రపంచ వేదికపై నిలబెట్టారు, భారత మహిళల్లో ఏషియన్ గేమ్స్ లో అత్యధిక పతకాలు సాధించిన రెండో క్రీడాకారిణిగా నిలవడం ఆమె కృషి, పట్టుదల, ప్రతిభకు నిదర్శనం, రాబోయే 2026 ఏషియన్ గేమ్స్ లో కూడా జ్యోతి మరిన్ని విజయాలు సాధించి దేశానికి మరింత గౌరవం తీసుకురావాలని స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఆకాంక్షించారు.

## మైనర్ డ్రైవింగ్,హెల్మెట్ ప్రాధాన్యత గురించి అవగాహన కార్యక్రమం"

**గన్నవరం నియోజకవర్గ జన సముద్రం ప్రతినిధి సురేష్**

కృష్ణాజిల్లా,గన్నవరం నియోజకవర్గం,ఉంగుటూరు మండలం,ఆత్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పొట్టిపాడు పాత టోల్గేట్ వద్ద ఎస్సై ఎన్ లక్ష్మీ నరసింహమూర్తి ఆధ్వర్యంలో సోమవారం మైనర్ డ్రైవింగ్,హెల్మెట్ యొక్క ప్రాధాన్యత గురించి వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



ఈ నేపథ్యంలో పాత చలానాలు కట్టని వాహనదారులకు చలానా రుసుములు త్వరగా చెల్లించమని సూచనలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆత్కూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram